నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 12, మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



3 లో..



## అన్ని తానై... అన్నింటా ఆమె..

# అమ్మ

- అమ్మ ఓ అమాయకురాలు...
- అమ్మ ఓ కంచుకవచం...
- అమ్మ ఓ సంగీత కళానిధి...
- అమ్మ ఓ గొప్ప స్నేహితురాలు...
- అమ్మ ఓ ఐ స్పెషలిస్ట్....
- విద్యాబుద్ధులను నేర్పిన అమ్మను వృద్ధాశ్రమాలల్లో వదిలేస్తున్నారు...





2 లో..



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అమ్మదనమున ఎంత కమ్మదనం ఉందిరా.. అమృతమ్ముకే ఆమె తీపి నేర్పిందిరా.. అన్నారో మహాకవి. సృష్టికి మూలం అమ్మ తన బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుతూ గుండెల్లో పెట్టుకుని పెంచుతుంది అమ్మ. బువ్వపెట్టి, బుజ్జగించి, లాలించి, పాలించి.. తన బిడ్డల్ని ప్రయోజకుల్ని చేసేంతవరకు విశ్రమించదు అమ్మ. ఈ సృష్టిలో అమ్మకన్నా విలువైంది ఏదీ లేదు. అందుకే 'మాతృదేవో భవ' అని దైవంతో సమానంగా అమ్మను కొలుస్తాం. అలాంటి అమ్మకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. ఆ తల్లిని గౌరవించాలన్న ఆలోచనతో పుట్టినదే మాతృదినోత్సవం. ఎక్కడో అమెరికాలో మొదలైన ఈ సంప్రదాయం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే స్థాయికి వెళ్లింది. అమ్మ విలువ ఎంత అంటే పంచ భూతాలు సైతం చెప్పలేనంత...ముక్కోటి దేవతలు సైతం శిరసు వంచి నమస్కరించేంత....కుభేరుడు సైతం లెక్క కట్టలేనంత...అలాంటి అమ్మ ప్రేమ పొందని బ్రతుకు వ్యర్థం. అమ్మ ఒడి భూతల స్వర్గం.నా అల్లరిని సహిస్తూ, నా ఏడుపుల్ని భరిస్తూ, నా చిరాకుల్ని అర్థం చేసుకుంటూ, నన్ను సన్మార్గంలో నడిపించిన అమ్మకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు.అమ్మ...! ఆ పదంలో ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం ఇంకా ఎన్నెన్నో...

## ఈ నెల 13 న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలో 144 సెక్షన్ అమలు

– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




2 లో..

# రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను జీరోకు పరిమితం చేస్తాం

- ఫైళ్ల్యాలు కప్పిపుచ్చుకునేందుకే రామజపం
- కాంగ్రెస్ అధికారంలోకి రావడం దేశానికి అవసరం
- రఘురాం రెడ్డి గెలుపు తథ్యం
- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఇవి చివరి గడియలు
- కొత్తగూడెం శాసనసభ ద సభ్యులు కూనంనేని



3 లో..

# అన్ని తానై అన్నింట్లో తానై ఆమె అమ్మ...!

ముక్కోటి దేవతలు సైతం శిరసు వంచి నమస్కరించేంత....కుబేరుడు సైతం లెక్క కట్టలేనంత...అలాంటి అమ్మ ప్రేమ పొందని బ్రతుకు వ్యర్థం. అమ్మ ఒడి భూతల స్వర్గం.నా అల్లరిని సహిస్తూ, నా ఏడుపుల్ని భరిస్తూ, నా చిరాకుల్ని అర్థం చేసుకుంటూ, నన్ను సన్మార్గంలో నడిపించిన అమ్మకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు.అమ్మ...! ఆ పదంలో ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం ఇంకా ఎన్నెన్నో... ఎంత చెప్పినా తక్కువే.. సృష్టికర్త అయిన బ్రహ్మను కూడా సృష్టించింది ఓ అమ్మేనని చెప్తారు. అటువంటి అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మానవులకు తెలిసిన అన్ని సంబంధాలలో, అన్నిటినీ అధిగమించే ఓ గొప్ప సంబంధం తల్లీబిడ్డల సంబంధం. సృష్టిలో నిష్కల్మషమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మ. అలాంటి తల్లులందరి కృషిని గుర్తు చేస్తూ, పిల్లల కోసం వారు చేసే త్యాగాలను గుర్తు చేసుకుంటూ జరుపుకునే పండుగ. మాటలకు అందనిది అమ్మ ప్రేమ. కడుపులో నలుసు పడిన నాటి నుంచి నవ మాసాలు ఎన్నో సంఘటనలు ఎదుర్కొని తన రక్త మాంసాలు పంచి అమ్మ పునర్జన్మనెత్తుతూ బిడ్డకు జన్మనిస్తుంది. పొత్తిళ్లలో పసికందును చూసి ప్రసవవేదనను మరిచిపోతుంది.'అమ్మంటే తెలుసుకో, జన్మంతా కొలుచుకో' అని ఒకరు, 'ఎవరు రాయగలరూ అమ్మా అను మాట కన్న కమ్మని కావ్యం.. ఎవరు పాడగలరూ అమ్మా అనురాగం తీయని రాగం'అంటూ మరొకరు అమ్మను మించి దైవం ఉందా? అవును మరి అవతారమూర్తి కూడా అమ్మకు కొడుకే కదా అంటూ అమ్మ గొప్పదనాన్ని తమ పాటల ద్వారా గేయ రచయితలు వ్యక్తం చేశారు. అమృతం ఎలా ఉంటుందో తెలియదు గాని అమ్మ ప్రేమ ముందు అది దిగదుడుపే. ఆమె ప్రేమ ఈ ప్రపంచాన్నే మరిపింపజేస్తుంది. ఆ పదానికి అంతటి మహత్యం ఉంది. అంతేకాదు దేవుడు అన్ని చోట్ల తాను ఉండలేక, అమ్మను సృష్టించాడంటారు. ఈ విషయం తెలుసుకోని మనం జన్మనిచ్చి, ఇంతటి వారిని చేసిన దేవతను కళ్ల ముందు ఉంచుకుని, కనిపించని ఆ దేవుడు కోసం గుళ్లు, గోపురాల చుట్టూ తిరుగుతాం. బ్రహ్మదేవుడు సృష్టించిన వాటిలో అమ్మను మించిన అపురూపం లేదు. వాస్తవానికి బ్రహ్మ అమ్మను సృష్టించలేదు. అమ్మే బ్రహ్మను సృష్టించింది. అమ్మ లేనిదే బ్రహ్మ ఎక్కడి నుంచి పుట్టాడు? మన భారతీయ సమాజం సైతం 'మాతృదేవోభవ, పితృదేవోభవ' అంటూ అమ్మకే అగ్రతాంబూలం ఇచ్చింది. ప్రపంచంలో ఏ ప్రాంతలోనైనా, ఏ దేశంలోనైనా సంస్కృతులు మారవచ్చు కానీ అమ్మ ప్రేమ మారదు. మనకు ఏ చిన్న బాధ కలిగినా అమ్మనే తలుచుకుంటాం. అమ్మ స్థానం అంత గొప్పది. ఆకలి అవుతుందన్న విషయం మనకంటే ముందే అమ్మే పసిగడుతుంది. తన బిడ్డ విజయాలు సాధించినప్పుడు అమ్మ ఆనంద అనంతన్ని దాటి వెళ్తుంది.

**-మాతృత్వం మహిళలకు గొప్ప వరం-**
**కుంచాల పద్మావతి గృహిణి భద్రాచలం**



మాతృత్వం మహిళలకు గొప్ప వరం అది సృష్టికి మూలం. తల్లిని ఒక రోజు కాదు ప్రతిరోజు ప్రేమించాలి. మా పిల్లల భవిష్యత్తు కోసం ఎండ, వాన, చలి అనక ఎంత కష్టపడినా తక్కువే అనిపిస్తుంది.

**-అమ్మ ఓ అమాయకురాలు...**
మనం తిరిగి తిరిగి ఇంటికి వెళితే గుమ్మంలోనే మన కోసం కళ్లల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తుంది. ఏం నాన్నా ఇప్పటిదాకా తిరిగితే ఆరోగ్యం ఏమైపోతుంది..రా.. ఓ ముద్ద తిందువుగాని అంటుంది తప్ప, అర్ధరాత్రిదాకా ఎక్కడ తిరిగొస్తున్నావురా అని ప్రశ్నించదు... అందుకే అమ్మ ఓ అమాయకురాలు.

**-అమ్మ ఓ కంచుకవచం...**
పరీక్షల్లో తప్పామనే కోపంతో నాన్న తిడుతుంటే, పోనీలే ఈ సారి కాకపోతే వచ్చే ఏడాది చదివి పాసవుతాడంటూ మనల్ని వెనకేసుకొస్తుంది. అందుకే అమ్మ మనకు ఓ కంచుకవచం.

**-అమ్మ ఓ చాదస్తపురాలు...**
మనకు ఏమాత్రం ఒంట్లో నలతగా ఉందంటే చాలు విలవిల్లాడిపోతూ, నిమిషానికోసారి బుగ్గల మీద, పొట్టమీద చెయ్యి పెట్టి చూస్తూ అమ్మో బిడ్డ వళ్ళు కాలిపోతుందంటూ అంత మాత్రానికే ప్రార్థించని దేవుడుండదు. అందుకే అమ్మ ఓ చాదస్తపురాలు.

**-అమ్మ ఓ సంగీత కళానిధి...**
సంగీత, సాహిత్య పరంగా, మాధుర్యంలోనూ అమ్మ లాలి పాటకు మించింది ఏముంది? ఏ సంగీత విద్వాంసుడు అమ్మలా పాడి నిద్ర పుచ్చగలడు? అందుకే అమ్మ సంగీత కళానిధి.

**-అమ్మ ఓ రాయబారి...**
స్కూలు ఫీజులు కట్టాలన్నా, మనకు ఇష్టమైనవి కొనుక్కోవాలన్నా, బలాదూర్ తిరుగుళ్లకు డబ్బు కావాలన్నా మన తరఫున నాన్నతో నానా తిట్లు తిని అవసరాలు, సరదాలు తీరుస్తుంది అందుకే అమ్మ రాయబారి.అమ్మ ఓ గొప్ప స్నేహితురాలు...ఎప్పుడూ మన గురించే ఆలోచన, మనమీదే ధ్యాస. అందుకే అమ్మ ఓ గొప్ప స్నేహితురాలు.

**-అమ్మ ఓ ఐ స్పెషలిస్ట్....**
కాకి పిల్ల కాకి ముద్దు అన్న చందం గా ఉంటుంది తల్లి ప్రేమ. అమ్మ కంటికి మనం చాలా అందంగా కనిపిస్తాం. అందుకే అమ్మ ఓ ఐ స్పెషలిస్ట్. అమ్మ గురించి ఎంత చెప్పినా ఇంకా మిగిలిపోతూనే ఉంటుంది ఆమె ప్రేమలా.

**-విద్యాబుద్ధులను నేర్పిన వారిని వృద్ధాశ్రమాలల్లో వదిలేస్తున్నారు...**
**జి. శ్రవంతి (స్టాఫ్ నర్స్)**
**శ్రీ షణ్ముఖ హాస్పిటల్, కొత్తగూడెం.**



ప్రపంచంలో అతి పేదవాడు ధనం లేని వాడు కాదు అమ్మ లేనివాడు. అమ్మ ప్రేమ దక్కినవాడు అత్యంత కోటీశ్వరుడు. బిడ్డను ప్రేమగా చూసే ప్రతి తల్లి 'మదర్ థెరిసా'యే. నడకే కాదు నాగరికతనూ నేర్పిస్తుంది అమ్మ.. అంతులేని ప్రేమానురాగాలకు, ఆప్యాయతకు మారుపేరైన తల్లి ఎవరికైనా ప్రత్యక్ష దైవమే. ఆప్యాయంగా అమ్మ కళ్లలోకి ఒక్కసారి చూస్తే సమస్త లోకాలు కనిపిస్తాయి. మనకు జన్మనివ్వడమే కాకుండా సమాజ నిర్మాణానికి దోహదకారి అయిన అమ్మను గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం.అమ్మ కోరుకునేది కొడుకు సంపాదించే డబ్బు కాదు. కొడుకు చూపించే కాసింత ప్రేమ. అమ్మా అని పిలిచే పిలుపు . కొడుకు గొప్పగా బ్రతుకుతున్నాడంటే ఆ తల్లి సంతోషం అంతా ఇంతా కాదు. అదే ఆ కొడుకుకు చిన్న కష్టం వచ్చిన విలవిలలాడేది మొదట అమ్మే . అటువంటి మాతృ మూర్తులు ఎందరో కంట తడి పెడుతూ కూడా నా కొడుకు ఎక్కడున్నా , నా బిడ్డ ఎక్కడున్నా సుఖం గా వుండాలని కోరుకుంటారు. అది అమ్మ మనసు.అలాంటి అమ్మలను బతికుండగానే దూరం చేసుకుంటున్న వాళ్లది అసలైన దౌర్భాగ్యం. కోట్లు కూడబెట్టినా వాళ్లది చెప్పలేనంత దరిద్రం . అమ్మ ప్రేమ లేని చోట ఎన్ని సిరి సంపదలుంటే ఏం లాభం.అమ్మ గురించి ఎంత చెప్పినా రుచించేది చాలా తక్కువ మందికి. తమ ఉన్నతి కోసం అమ్మ జీవితాన్నే త్యాగం చేస్తే చివరకు తల్లిని కూడా చూడలేని పరిస్థితిలో చాలా మంది వారిని వృద్ధాశ్రమాలకు తరలిస్తున్నారు. తన బిడ్డల కోసం రెక్కలు ముక్కలు చేసుకుని బిడ్డల బాగు కోసం కడుపు కట్టి కూడబెట్టి పెద్ద చదువులు చదివిస్తే చివరకు అనాథలు గా అమ్మలను మారుస్తున్న బిడ్డలున్నారు. ఇది చాలా బాధాకరం . తల్లిదండ్రులు జీవించి ఉండగానే మనసారా సేవించి మనబాల్యంలో వారు పంచిన ఆప్యాయతానురాగాలను తిరిగి పంచి కన్నవారి ఋణం తీర్చుకోండి. కాలం కరిగిపోయిన తరువాత ఎంత ఏడ్చినా ఏంటి ఫలితం?

**-నవసమాజ నిర్మాణం, భవిష్యత్తు నేటి బాలల పై ఉంటుంది.**
**-గుమ్మడి. శాంత -లాయర్,**



పిల్లకి న్యాయం పై, సమాజం పై మంచి, చెడులపై అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరి కి ఉపయోగ పడేలా తల్లి పిల్లల్ని తీర్చి దిద్దాలి. నవసమాజ నిర్మాణం, భవిష్యత్తు నేటి బాలల పై ఉంటుంది కాబట్టి వారిని తల్లి వారిని సన్మార్గంలో నడిచేలా తయారు చేయాలి.

-అత్తగారిని తల్లిలా భావించాలి-జి. శ్రవంతి (స్టాఫ్ నర్స్)
వాస్తవానికి పిల్లలు తమ తల్లికి ప్రత్యేక అనుభూతిని కలిగించడానికి ఎటువంటి సందర్భం వచ్చిన వదిలిపెట్టరు. మరి అలాంటిది కూతురు తన తల్లిపై ప్రేమని తెలిపే సందర్భం వస్తే ఎంతగా ఆనందిస్తుందో చెప్పలేం. అటువంటి కూతురు పెళ్లయిన తర్వాత అమ్మానాన్నలను వదిలి అత్తమామల ఇంటికి వెళ్తుంది. ఈ సందర్భంగా తల్లిని చాలా మిస్సవుతుంది. అదే సమయంలో తన అత్తగారిని తల్లిలా చూసుకోవాలి.

**-ఆస్తి,అంతస్తులు కాదు చక్కటి విద్యాబుద్ధులు నేర్పించాలి-**
**ఆర్. సుజాత (టీచర్)**



ఆస్తి అంతస్తులు సంపాదించడం కంటే చక్కటి విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉపయోగపడేలా పిల్లల్ని తీర్చిదిద్దడంలో ఉన్న ఆనందం ఎందులోనూ ఉండదు. గర్వంగా, గౌరవంగా బ్రతికే బ్రతుకును పిల్లలకి బహుమతిగా అందించాలి.

**-పిల్లలు అన్ని పంచుకోవాలి -తులసమ్మ, గృహిణి**



నేటి కాలంలో చాలా మంది తమకే అన్నీ తెలుసు అన్నట్లుగా తల్లిదండ్రుల మాట పెడచెవిన పెడుతున్నారు. అలా కాకుండా వారు ఏమనుకుంటున్నారో వారి సలహాలు తీసుకోండి. మీరేమనుకుంటున్నారో వారికి అర్థమయ్యేలా చెప్పి వారి అంగీకారంతో పనులు చేయండి. అదే తల్లికి పిల్లలు ఇచ్చే అరుదైన గౌరవం.

**-పిల్లలే నా ప్రపంచం-వి రజిత,డబ్ల్యు.పి.సి 627**



నాకు ఇద్దరు కూతుర్లు పిల్లలె నా ప్రపంచం, వారే నా ప్రాణం ఎంత కష్టమైన పిల్లల కోసం కష్టించిన నాకు కష్టం అనిపించదు.గృహిణిలకు ఉన్న సౌకర్యం మాకు లేకపోవడం బాధాకరం. పిల్లల్ని విడిచి ఉద్యోగం కోసం పరిగెడుతూ ఉండాలి. వారితో గడిపే సమయాన్ని కోల్పోతున్నామని బాధ తప్ప వారికి బంగారు బాట వేస్తామన్న నమ్మకంతో ఉద్యోగం చేస్తున్నాను. విద్య, వైద్యం సకల సౌకర్యాలు సంపూర్ణంగా వారికి అందించగలుగుతామని నమ్ముతూ ఉద్యోగం చేస్తున్నాను.

**-అత్తగారిని తల్లిలా భావించాలి, కుంచాల అశ్విని గృహిణి ఖమ్మం**



వాస్తవానికి పిల్లలు తమ తల్లికి ప్రత్యేక అనుభూతిని కలిగించడానికి ఎటువంటి సందర్భం వచ్చిన వదిలిపెట్టరు. మరి అలాంటిది కూతురు తన తల్లిపై ప్రేమని తెలిపే సందర్భం వస్తే ఎంతగా ఆనందిస్తుందో చెప్పలేం. అటువంటి కూతురు పెళ్లయిన తర్వాత అమ్మానాన్నలను వదిలి అత్తమామల ఇంటికి వెళ్తుంది. ఈ సందర్భంగా తల్లిని చాలా మిస్సవుతుంది. అదే సమయంలో తన అత్తగారిని తల్లిలా చూసుకోవాలి..



## ఈ నెల 13 న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలో 144 సెక్షన్ అమలు

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఈ నెల 11 సాయంత్రం 4:00 గంటల నుండి 14వ తేదీ సాయంత్రం 6:00 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవరూ కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని సూచించారు.కావున జిల్లాలో ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని కోరారు.ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సీ-విజిల్ యాప్ ద్వారా గానీ, డయల్ 100కి ఫోన్ చేసి గానీ దగ్గరలోని పోలీసు అధికారులకు గానీ సమాచారం అందించాలని ప్రజలను కోరారు. జిల్లాలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఉంటుందని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించి తమ ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం 12 అంతరాష్ట్ర, 04 అంతర్ జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. అక్రమంగా నగదు మద్యం, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో మొత్తం 971 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో 146 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు.చెక్ పోస్టుల ద్వారా మరియు జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,33,18,381/-ల రూపాయల నగదును, రూ.17,75,728/- ల విలువ గల 2696 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300/-విలువ గల 828 కేజీల గంజాయిని, 11,74,500/- రూపాయల విలువ చేసే బంగారు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి మొత్తం రూ.3,69,53,909/- లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 660 కేసుల్లో 1082 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో భద్రతా బలగాల చేత ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఓటు హక్కుపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను జీరోకు పరిమితం చేస్తాం

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను సున్నా స్థానాలకు పరిమితం చేస్తామని, ఈ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా కొత్తగూడెం తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. చీకటి మిత్రులైన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు వారి పదేళ్ల పాలనలో దేశానికి, రాష్ట్రానికి చేసిందేమీలేదని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని సాగనంపింది ప్రజలు బిజెపిని కూడా గద్దెదింపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకురావడం, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టడం మినహా దేశ ప్రజలకు బిజెపి చేసింది శూన్యమని విమర్శించారు. దేశానికి, దేశ ప్రజలకు పదేళ్లపాలనలో చేసింది, చెప్పుకునేది లేకనే రామజపం వల్లిస్తోందని, అనాదిగా దేశ ప్రజలకు రాముడిపై ఉన్న భక్తికి కొదువలేదని అన్నారు. కుల, మత రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య, లౌకిక పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, ఇండియా కూటమి పాలన ప్రస్తుత పరిస్థితిలో దేశాన్ని అవసరమన్నారు. ఖమ్మం పార్లమెంటు స్తానం నుంచి మిత్రపక్షాల మద్దత్తుతో పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు తథ్యమని, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండో స్థానంకోసం పోటీపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఇవి చివరి గడియలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను వెతుక్కునే పరిస్థితి ఈ పార్టీదాని, రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని తీరతామని అన్నారు. రఘురాం రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాస రావు, అన్నవరపు సత్యనారాయణ, గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్ చాంద్, పల్లపోతు సాయి, రావి రాంబాబు, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది,మైక్రో అబ్జర్వర్ల తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జి కోల్టే పరిశీలనలో ఎన్ ఐ సి వారు రూపొందించిన సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక,భద్రాచలం మరియు అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1105 పోలింగ్ కేంద్రాలకు గాను 1105 బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అదనంగా 20% సిబ్బందిని కేటాయించామని తెలిపారు. దీనితోపాటుగా మహిళా ,యూత్ పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను 225 మంది మైక్రోఅబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగ ప్రసాద్ మరియు ఎన్ఐసీ డిఐఓ సుశీల్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలింగ్ ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు

–జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో శనివారం సాయంత్రం 4:00 గంటల వరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వరావుపేట నియోజకవర్గాల్లో 169సమస్య త్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ప్రకటనలో తెలిపారు.

# మందలపల్లిలో బీఆర్ యస్ అభ్యర్థి నామా గెలుపుకై ముమ్మర ప్రచారం...



దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) – ఈ నెల 13వ తేదీన జరుగునున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాక్షిస్తూ మందలపల్లి బీ ఆర్ఎస్ నాయకులు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు ఈ క్రమంలోనే బి ఆర్ ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా సమస్యల పార్లమెంటులో వినిపించడానికి నామ నాగేశ్వరావును గెలిపించి పంపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే, తదితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు..

# బలరాం నాయక్ గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) – మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఒకవైపు తండ్రి మరణించినప్పటికీ ఆ రెండు, మూడు రోజులు మాత్రమే కుటుంబ సభ్యులతో గడిపిన కనకయ్య అభ్యర్థి గెలుపు కోసం నడుం బిగించాడు. ఈ మేరకు నియోజకవర్గంలోని గార్ల, బయ్యారం, కామేపల్లి, టేకులపల్లి, ఇల్లందు మండలాల్లో తానే దగ్గర ఉండి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటు కార్యకర్తలను ఉత్తేజ పరుస్తున్నారు. బిజెపి మతతత్వ పార్టీ అని, పదేళ్ల కాలంలో అంబానీ, ఆదానిలాంటి వాళ్లకే పెద్ద పీట వేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను అధోగతి పాలు చేశారని కనకయ్య పలు ప్రచార సభల్లో విమర్శించారు. ఇల్లందు ప్రాంతంలో సింగరేణి బొగ్గు గనులను పరిరక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. ఇల్లందు పట్టణంలోని మున్సిపల్ వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయాలని కోరుతున్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామపంచాయతీలలో కనకయ్యకు ప్రజలు మంగళ హారతులతో బ్రహ్మరథం ప డుతున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో తనకు 50 వేల పైచిలుకు మెజార్టీ ఇచ్చిన ఓటర్లు పార్లమెంటు ఎన్నికల్లో కూడా బలరాం నాయక్ అదే విధమైన ఆశీర్వాదాన్ని ఇవ్వాలని ఆయన కోరుతున్నారు.



# బాలాజీ నగర్ పంచాయతీలో బలరార్ గెలుపుకై వల్లాల విసృత ప్రచారం.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశం తొ పార్లమెంట్ అభ్యర్థి బాలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటేయాలని కోరుతూ బాలాజీ నగర్ పంచాయతీ వార్డు మెంబర్ వల్లాల రంజిత్ కుమార్ శనివారం బాలాజీ నగర్ పంచాయతీలోని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రస్తుతం అందించిన పథకాలను వివరించుతు పార్టీ కరపత్రం అందించాడు. ఈ సందర్భంగా వల్లాల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి కొరకై పనిచేస్తున్న పార్టీని గెలిపించుకోవాలని, మరికొన్ని రోజులలో ఇచ్చిన హామీలను పూర్తి చేయబోతున్నారని తెలిపారు. 13వ తారీకు జరిగే ఓటింగ్ లో నాలుగో నెంబర్ వద్ద ఉన్న హస్తం గుర్తు ఫోటో కు ఓటు వేసి బంపర్ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయకుని గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నానని పేర్కొన్నారు. ప్రచారంలో పాల్గొన్నవారు మండలపార్టీ అధ్యక్షులు పులిసైదులు,రవి, సంపత్, సామ్రాజ్యం,కృష్ణ, పార్వతి,గన్షామ్,దిలీప్,యశోద, నాగేష్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# కోరం ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో చేరికలు

ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) – ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరారు. అదేవిధంగా మండలాల్లో కూడా వివిధ పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలు కనకయ్య ఆధ్వర్యంలో పార్టీ కండువాలను కప్పుకున్నారు. దీంతో పార్టీ క్యాడర్ మరింత పొంచుకుంది. అధికార పార్టీలో ఉంటే తమకేమైనా పదవులు వస్తావేమోనని ఊహించుకునే కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. అంతేకాకుండా ఆయా వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను కూడా పార్టీ నాయకుల ఎమ్మెల్యే ద్వారా మంజూరు చేసుకోవచ్చుని అనుకుంటున్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 12, మే 2024

# కోరం, బలరాం ఆధ్వర్యంలో ధనియాకుల చేరిక



చైర్మన్ లోద్ కృష్ణ, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ యదులపల్లి అనసూయ, జిల్లా మహిళా నాయకురాలు వరలక్ష్మి, ఐఎన్టియుసి సింగరేణి గుర్తింపు యూనియన్ ఇల్లందు ఏరియా అధ్యక్షులు జేవియర్, తదితరులు పాల్గొన్నారు. వేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను అధోగతి పాలు చేశారని కనకయ్య పలు ప్రచార సభల్లో విమర్శించారు. ఇల్లందు ప్రాంతంలో సింగరేణి బొగ్గు గనులను పరిరక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లను కోరారు. ఇల్లందు

**– కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కామేపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు, కామెపల్లి సొసైటీ అధ్యక్షుడు దని యాకుల రామారావు అతనితో పాటు9 మంది సొసైటీ డైరెక్టర్లు వారితో పాటు 250 కుటుంబాలు శనివారం కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో కామేపల్లి మండలం లో టిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ అయినట్టు పార్టీ వర్గాలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఈనాడు భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావలసిన అవసరం ఎంతో ఉందని,మోడీ ప్రభుత్వం పదేళ్ల పరిపాలనలో సామాన్య పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని చెప్పుకోదగ్గ సంక్షేమ పథకం కనబడటం లేదని కోరం అన్నారు. కార్మిక కర్షకులకు రైతులకు నల్ల చట్టాలు తీసుకొచ్చి పలు ఇబ్బందులకు గురి చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటు



వేసి గెలిపిస్తే కేంద్రంలో ప్రధానిగా రాహుల్ గాంధీ ఉంటాడని పేద ప్రజల సంక్షేమాన్ని రాహుల్ గాంధీ మాత్రమే అందించగలరని చూడగలరని కోరం కనకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులిగళ్ల మాధవరావు, డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు,ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప,చిల్లా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులుబోళ్ల సూర్యం, సంశుద్దీన్, కమల్ లొద్, హరి హర క్షేత్రం మాజీ పాలకమండలి పట్టణంలోని మున్సిపల్ వార్డుల్లో ఇంటింటి కీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయాలని కోరుతున్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామపంచాయతీలలో కనకయ్యకు ప్రజలు మంగళ హారతులతో బ్రహ్మరథం పడుతున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో తనకు 50 వేల పైచిలుకు మెజార్టీ ఇచ్చిన ఓటర్లు పార్లమెంటు ఎన్నికల్లో కూడా బలరాం నాయక్ అదే విధమైన ఆశీర్వాదాన్ని ఇవ్వాలని ఆయన కోరుతున్నారు.

# బలరాం నాయక్ కు ఓటేస్తే రాహుల్ గాంధీకి వేసినట్టే : కోరం కనకయ్య

**– ఇల్లందు అభివృద్ధికి కట్టుబడి ఉంటా ం– పోరిక బలరాం నాయక్.**

**– ఇల్లందులో బలరాం నాయక్ రోడ్ షోకు విశేష స్పందన.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం ఇల్లందులో నిర్వహించిన రోడ్డు షో కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు కేంద్రమంత్రిగా పనిచేసిన తాను ఇల్లందు అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేశానని రహదారుల ను నిర్మించానని తెలిపారు. అనేకసార్లు మంత్రిగా ఇల్లెందుకు వచ్చానని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేవాలయాల పేరుతో దేవుళ్ల పేరుతో హిందూ మతాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను మభ్యపెడుతూ అధికారంలోకి వస్తున్నాడన్నారు. సామాన్య పేద ప్రజలను పట్టించుకోలేదని, చెప్పుకోదగ్గ సంక్షేమ పథకాలు అందివ్వలేదని, ఇచ్చినా వాగ్దానాలను తుంగలోతొక్కాడని, మరొకసారి అధికారం చేపట్టాలని అబద్ధపు హామీలను ఇస్తున్నాడని వారు విమర్శించారు. జీఎస్టీ పేరుతో సామాన్య ప్రజల నడ్డి విరిచాడని ఆయన ఆవేదన చెందారు. సామాన్యులు నిత్యావసరాలను కొనుగోలుచేయలేని స్థితిలో ఉన్నారని, ధర తగ్గదలలో నరేంద్ర మోడీ నిర్లక్ష్యం వహించడంతో ధరలో భగ్గుమంటూ సామాన్య



ప్రజలు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. కార్మికుల కర్షకుల రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ఉన్న సంక్షేమ చట్టాలను రద్దుచేసి అంబానీ ఆదాని లాంటి కుబేర పారిశ్రామికవేత్తలకు అండగా నరేంద్ర మోడీ నిలిచాడని తెలిపారు. అలాంటి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్ద దింపేందుకు సామాన్య ప్రజలు కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నారు. కేంద్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి సిపిఐ,సిపిఎం, తెలుగుదేశం మిత్రపక్షాలన్నీ కాంగ్రెస్కు మద్దతునిస్తున్నాయని, ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలన్నారు. ఈ రోడ్ షో లో సిపిఐ ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే సారన్న, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఏ నబి, ఇల్లందు మునిసిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర టీపీసీసీ మాజీ కమిటీ మెంబర్ జానీ, సీనియర్ నాయకులు దల్సింగ్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్,చిల్లా శ్రీనివాస్, మడుగు సాంబమూర్తి, ధనంజయ, పింగళి నరేష్, మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, మహిళా జిల్లా నాయకురాలు వరలక్ష్మి,ఇల్లందు పట్టణకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,సుమిత్ కోరి,దుబాయ్ శీను,మడుగు సాంబమూర్తి,బోళ్ల సూర్యం,మహిళా పట్టణ అధ్యక్షురాలు గొల్లపల్లిస్వరూప, ఐ ఎన్ టి యు సి నాయకులు వెంకటనారాయణ,కౌన్సిలర్లు ఆజాం, అంకపాక నవీన్ కుమార్, ఐఎన్టియుసి గుర్తింపు యూనియన్ ఇల్లందు ఏరియా అధ్యక్షులు జేవియర్, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద పాసిస్టు బిజెపినీ, దాని మిత్రపక్షాలను ఓడించండి

**– ఇండియా కూటమి అభ్యర్థుల్ని గెలిపించండి.**



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – మతోన్మాద ఫాసిస్టు బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ పిలుపునిచ్చారు. 18వ లోక్ సభ ఎన్నికలు మే 13న జరుగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల ప్రచారం జోరందుకున్నదని అందులో భాగంగా శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్టీ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ లు మెజారిటీ హిందూ మతోన్మాదంతో సమీకరణ చేస్తున్నాయని అది అందరి ప్రజాస్వామిక హక్కులకు వ్యతిరేకమైనదని, ముస్లింలు, క్రిస్టియన్లు మాత్రమే దానికి శత్రువులు కాదని హిందువులలో 80 శాతం దళిత, ఆదివాసి, పేద బలహీన వర్గాలకు వ్యతిరేకమైనదని దానికోసం వారిలో మెజార్టీ ఉన్మాదాన్ని, విద్వేషాగ్నిని, ఉద్వేగాన్ని కలిగిస్తుందన్నారు. ఈ పాసిస్టు ప్రమాదం నుంచి దేశం బయటపడాలని, వందల సంవత్సరాల పాటు ప్రజాతంత్ర ఉద్యమాలతో పోరాడి సాధించుకున్న పరిమిత ప్రజాస్వామ్య హక్కులను ఇస్తున్న రాజ్యాంగాన్ని సైతం మోడీ ప్రభుత్వం రద్దు చేయ పూనుకుంటున్నదని ఆరోపించారు. అందుకే తెలంగాణలో జరగబోతున్న ఎన్నికలలో బిజెపిని టార్గెట్ గా చేసుకొని, ప్రజాస్వామిక, లౌకిక, శక్తులు దానిని ఓడించాలని కోరుతున్నామని, ముక్కోణపు పోటీ ఉన్నచోట ఎవరు బిజెపిని ఓడించగలరో చూసి అంచనా వేసుకొని ఓటు వేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. విప్లవ శక్తులు స్వతంత్రంగా తమ పిలుపులను అమలు చేస్తూ, మతోన్మాద ఫాసిస్టు బిజెపిని తాత్వికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా పోరాటం ద్వారా ఎదుర్కొని ఓడించాలని కోరారు. వందల ఏళ్ల సహజీవన భారతాన్ని ప్రేమిద్దామని, మత విద్వేషాన్ని పాసిజాన్ని ఓడిద్దామని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్, మండల నాయకులు పాయం వెంకన్న, కోడూరి జగన్, తెల్లం రాజు, సి.హెచ్.సతీష్, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కుమార్, దుగ్గి రాంబాబు, పూనెం లక్ష్మయ్య, మోకాళ్ళ ఆజాద్, కల్తీ రామన్న, మోకాళ్ళ పాపయ్య, ధారావత్ మోహన్, సనప కిశెంధర్, ధారావత్ ఆర్యా, వూకె శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి నామా గెలుపు తథ్యం- కూసన వీరభద్రం

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం చివరి రోజున నామా నాగేశ్వరరావు గెలుపు కోసం కూసన ఆద్వర్యం లో బాబు క్యాంప్ లో 199,200 బూత్ లలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి ప్రచారం లో నమూనా బ్యాలెట్ ను చూపుతూ ప్రచారం నిర్వహించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్ధ ప్రజా నాయకుడు నామా కు మద్దతుగా నిలబడి కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ యొక్క కార్యక్రములో ఎల్దండి సదా మోహన్,ఎలుక చందర్, శివ, రవి, నవీన్,దీపక్, ఫణి, యోగానందం, లలిత, జుబేదా, రుబీనా,మున్నీ,కలావతి తదితరులు పాల్గొన్నారు



# అమ్మ ప్రేమకు వందనం...

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



మదర్స్ డే సందర్భంగా అరుణోదయ మెరిట్ స్కూల్ ప్రిన్సిపాల్ వి. వి. ప్రసాద్ మదర్స్ డే శుభాకాంక్షలతో ... తల్లి గొప్పతనాన్ని తెలుపుతూ.... గర్భ కుహరంలో నువ్వు తంతుంటే ఆనందంగా మురిసిపోయింది. లాలనగా పలకరించింది నువ్వు పుట్టాక నీ ఎదుగుదలకు పొంగిపోయింది నీ బాధలకు అమ్మ కొంగు ఓదార్పు అయింది.. నీ ఆరోగ్యం కోసం అమ్మ ఒడి వైద్యశాల అయింది నీ ఆకలి తీర్చే అక్షయపాత్ర అమ్మ నీ ఆశలకు ఊపిరి పోసే నేస్తం అమ్మ నీ కష్టాలకు బాసటగా నిలిచేది అమ్మ ఇంటిల్లి పాదికి నిత్య సేవకురాలు అమ్మ అందరిని రక్షించే నిస్వార్థ సైనికురాలు అమ్మ ఒక్క మాటలో చెప్పాలంటే సర్వ వేద సారం అమ్మ సకల జీవజాతికి జీవం అమ్మ అమ్మ ఆత్మీయ బంధువు ప్రాణం పోతున్నా ప్రాణ ప్రతిష్ట చేసేది అమ్మ అందుకే ... అమ్మా .. నీ ప్రేమకు పాదాభివందనం శిరసాభివందనం. సూర్య పాఠకులకు మదర్స్ డే శుభాకాంక్షలు.

# మురికి కూపంగా క్రీడాప్రాంగణం

## మురికినీరు తొలగించిన యువకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే11)మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైప్ లైన్ లీకేజీతో క్రీడాకారులు,వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు క్రీడా మైదానం లో నిలిచింది.నిలిచిన నీటిలో పందులు, పశువులు పొర్లుతుండటంతో మురికి కూపంగా మారింది.ఈ విషయమై అధికారులు మొరపెట్టుకున్న పట్టించుకోవటం లేదని క్రీడాకారులు వాపోతున్నారు.దీంతో క్రీడాకారులు స్వయంగా మురికి నీటిని తొలగించారు. ఇప్పటికైన అధికారులు క్రీడా మైదానంలో గుంతలు పూడ్చాలని,నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు.యువకులు జాన్ వెస్లీ, కాకాటి సాయి, గంగరబోయిన మురళి, దామెర్ల నాగరాజు,సన్నీ,చందు,బట్టు కళ్యాణ్,సుమంత్, తరుణ్‌సాయి తదితరులు కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అమలులో 144 సెక్షన్

## గుంపులుగా గుమ్మికూడవద్దు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే11)లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలులోకి వచ్చిందని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం లు తెలిపారు. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మాస్ ప్రచారం ముగిసిందని, సభలు, సమావేశాలు, మైకులు,డీజేలు, ఊరేగింపులకు అనుమతులు లేవన్నారు. గుంపులు గుమ్మికూడవద్దని, 5 గురికంటే తక్కువమంది కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించుకోవచ్చన్నారు. సింగరేణి మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై పోకస్ పెట్టామన్నారు.పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు నిర్భయంగా రావటానికి కావల్సి ఏర్పాట్లు చేశామన్నారు.ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

# ఎన్నికల ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ఎన్నికల ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేస్తున్న ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, అన్ని సెగ్మెంట్ల రిసిప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాల్లో సెక్టార్లు, పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి టేబుళ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి తీసుకొనే, అప్పగించే సందర్భాల్లో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఏ సెగ్మెంట్ కు సంబంధించి ఆయా సెగ్మెంట్ కు కేటాయించిన ప్రదేశంలో సులభంగా



వెళ్లేలా ఆయా సెగ్మెంట్ లకు కేటాయించిన కలర్ కోడ్ అనుసరించేలా చూడాలన్నారు. బస్సుల రాకపోకలు ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద సిసి కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. కారిడార్ లలో మంచి వెలుతురు వుండేలా లైట్లను పెంచాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం పనులు శనివారం రాత్రి లోగానే పూర్తికావాలన్నారు. ఎండలు దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అకాల వర్షం వస్తే, అందుకు సన్నద్ధంగా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పోలీసులు, సూక్ష్మ పరిశీలకులకు భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. పనులన్నీ ఆదివారం ఉదయం 6 గంటల లోపు పూర్తయ్యేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణం లో లోకసభ ఎన్నికల నిర్వహణ



**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం, సూర్య బ్యూరో**

లోకసభ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్.. తదితర ఎన్నికల విధులపై సిబ్బందికి పోలీస్ కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండటంతో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలపై పోలీస్ సిబ్బందితో వీడియో కన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల్లో తమకు కేటాయించిన విధులను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రెండు రోజుల్లో పోలింగ్



జరగనున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వుండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రలోభాలకు సంబంధించిన ఏమైనా సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రూట్ మొబైల్ పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అప్రమత్తంగా వుండాలని, ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కారించాలని సూచించారు. పోలింగ్ రోజు ఓటర్లు క్యూ లైనులో వుండేలా చూసుకోవాలని, నిషేధిత వస్తువులు పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లకుండా, మర్యాదగా నడుచూకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికల విధి విధానాలు, నియమ నిబంధనలు, సంబంధిత చట్టాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది కేటాయించిన ప్రాంతాల నుండి వెళ్లకుండా వుండాలన్నారు. సమావేశంలో ఆడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఆడిషనల్ డీసీపీ నరేష్ కుమార్,ఏఎస్పీ అవినాష్ కుమార్,ఏసీపీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# “విప్పలమడకలో”నామాతనయుల”ప్రచారం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

వైరా మండలం విప్పలమడక గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ నామానాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నామ తనయులు ప్రచారం నిర్వహించారు ప్రచారంలో నామా తనయులు నామ పృధ్వి తేజ భవ్య తేజ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు కేజీ సిరపురం గ్రామంలో తండ్రి గెలుపు కోసం వెంకటేశ్వర స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నామ తనయులు పూజలు నిర్వహించారు ప్రచార సందర్భంగా గ్రామాలలో నామ తనయులకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా నామ తనయుడు పృథ్వీతేజ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తన తండ్రిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిధులు కావాలంటే తన తండ్రి నామా నాగేశ్వరావు ను గెలిపించాలని కోరారు గత మూడు దశాబ్దాలుగా నామ ముత్తయ్య ట్రస్ట్ పేరుతో ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు పేదలను ఆదుకో వడమే తమ లక్ష్యం అని అన్నారు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు పార్లమె ంటులో ప్రతిపక్ష నేతగా మాట్లాడి ఎన్నో ప్రత్యేక నిధులు తీసుకువచ్చారని అన్నారు రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డారని అన్నారు ఈ కార్యక్రమంలో నామ తమ్ముడు తనయుడు సాయిరాం విప్పలమడక కేజీ సిరిపురం బీఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైరాలోఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు మతతత్వ బిజెపిని ఓడించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, బానోతు విజయ భాయి, సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం , ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి నాగి, మిట్టపల్లి నాగి ,మిట్టపల్లి రాఘవరావు, కొప్పురావురి వెంకటకృష్ణ, పోల శీను ,మిట్టపల్లి శ్రీను,వెంపటి రంగా, కొప్పురావూరి శబరినాద్.



# తెలంగాణలో నిలిచిపోయిన పదోన్నతులు,బదిలీలు నిర్వహించాలి.. డిఎస్ నాగేశ్వరరావు

## టెట్ పై హైకోర్టు మధ్యంతర తీర్పును అందరికీ వర్తింపచేయాలి.. టీఎస్ యుటిఎఫ్

## సంవత్సరాలకు కొద్దిగా ఉద్యోగరీత్యా భార్య..భర్తలు దూరం.. జిల్లా సరిహద్దుల అవతల భార్యలు.. భర్తలు ఇంకొక జిల్లా నా!!?



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ యూనియన్ ఉపాధ్యాయ సంఘం తరపున తమ డిమాండ్లను నెరవేర్చాలని,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపాధ్యాయ సంఘాలు, తమ కోరికలను రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. వేసవి పాలకు సెలవులు బదిలీలను అమలు చేసి తమరి ఉదార భావాన్ని బహిరంగ పరచాలని ఉపాధ్యాయ సంఘాలు భార్య భర్తలు ఉపాధ్యాయుల నుండి భార్య ఒక జిల్లాలో భర్త ఒక జిల్లాలో తమ పిల్లల చదువులు కోసం ఇంకొక జిల్లాలో దూరంగా ఉండి బతుకుతున్న ఉపాధ్యా యులు, సంవత్సరాలకు కొద్దిగా ఉద్యోగరీత్యా భార్య.. భర్తలు దూరం.. జిల్లా సరిహద్దుల అవతల భార్యలు.. భర్తలు ఇంకొక జిల్లా నా!!?కోరికలను నెరవేర్చాలని తెలంగాణ ముఖ్యమంత్రికి విన్నవించుకుంటున్నాము. ఉపాధ్యాయుల బదిలీలను మధ్యలో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీల ప్రక్రియను ఎన్నికలు అయిపోయిన వెంటనే ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని నిర్వహించాలని టిఎస్యుటిఎఫ్ సింగరేణి మండల కమిటీ శనివారం సమావేశంలో జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అట్లాగే పదోన్నతులకు టెట్ అవసరం లేదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ఆ తీర్పును అందరికీ వర్తింపచేసి ప్రభుత్వం వెంటనే పదోన్నతులు,బదిలీలు వేసవి సెలవులలోనే పూర్తి చేయుటకు షెడ్యూల్ విడుదల చేయాలని,జూన్ నెలలో పాఠశాలల ప్రారంభం నాటికి ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,అలాగే బదిలీ అయి ఇంకా రిలీవ్ కానివారిని రిలీవ్ చేయాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే వి కృష్ణరావు, బానోత్ మంగిలాల్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నాగలక్ష్మి, సూర్య, కోశాధికారి యం.నాగేశ్వరరావు, కార్యదర్శులు, రామకృష్ణ, భాస్కర్, గంగాధర్, రామారావు, పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 13వ తేదీన పోలింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి, ఎన్నికల ఏర్పాట్లు, సైలెన్స్ పీరియడ్ పై మీడియా, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమీషన్ పోలింగ్ సమయం ఒక గంట పొడిగించిందని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేయవచ్చని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 1896 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 7 లక్షల 87 వేల 160 మంది పురుషులు, 8 లక్షల 43 వేల 749 మంది స్త్రీలు, 130 మంది ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. 30,389 మంది దివ్యాంగులు, 10,318 మంది సీనియర్ సిటీజేన్స్ ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో 27 ఎఫ్ఎస్టీ, 21 ఎస్ఎస్టీ, 31 ఎంసిసి బృందాలు, 203 మంది సెక్టార్ అధికారులు, 6 రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటుచేసినట్లు, వీటికి అదనంగా 5 ఎఫ్ఎస్టీ టీములు శుక్రవారం నుండి నిఘాకు వుంచినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే సినియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించడం జరిగిందని, వారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుతో ఓటింగ్ కొరకు పోలింగ్ కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి రవాణా సౌకర్యానికి సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఇప్పటికి 15 వేల మంది దరఖాస్తు చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ రోజున సెక్టార్ అధికారులతో పాటు పోలీసు ఎస్కార్ట్ తో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం జరుగుతుందని, అలాగే సెక్టార్ ఆఫీసర్ల వద్ద 2 చొప్పున రిజర్వు ఇవిఎం యంత్రాలను అందుబాటులో ఉంచినట్లు, ఎక్కడైనా సమస్య వస్తే రిజర్వు ఇవిఎం యంత్రాలను వాడడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంటులకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, మధిర అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి మధిరలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లో, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి అశ్వారావుపేట లోని వ్యవసాయ కళాశాలలో ఇవిఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలకు సంబంధించి కమీషనింగ్ చేసి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పోలింగ్ విధుల పట్ల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, 7-ఏ ద్వారా పోలింగ్ కేంద్రం బయట అభ్యర్థుల లిస్ట్, 12 రకాల గుర్తింపు కార్డుల వివరాలు, పోలింగ్ కేంద్రంలో చేయదగినవి, చేయకూడని వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఓటర్లకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ ల పంపిణీ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఇట్టి స్లిప్ లో వారి పోలింగ్ కేంద్రం పేరు, సంఖ్య, వారి ఓటరు వరుస సంఖ్య, ఓటరు గైడ్ ఉంటాయని, అవి ఓటరుకు సహాయకారిగా ఉంటాయని, జిల్లాలో ఇప్పటి వరకు 98 శాతం స్లిప్పులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారని, పంపిణీ కాక మిగిలిన వాటిని ఎ.ఎస్.డి. జాబితా తయారుచేసి, సంబంధిత పోలింగ్ కేంద్రాలకు అందజేయడం జరిగిందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లో భాగంగా హోమ్ ఓటింగ్ సంబంధించి మందికి గాను 2728 మంది ఓటు వేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 86 లక్షల, 26 వేల రూపాయల విలువ గల బహుమతులు, రూ. 3 కోట్ల 47 లక్షల 31 వేల నగదు, రూ. ఒక కోటి 6 లక్షల 40వేల విలువ గల లిక్కర్, రూ. 24 లక్షల 39 వేల విలువ గల గంజాయి







సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సీ విజిల్, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని, పోలింగ్ పూర్తి అయ్యేంత వరకు వచ్చే ఫిర్యాదులను పరిశీలిస్తామని ఆయన అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ గా పరిగణించి ప్రచార కార్యక్రమాలపై, లౌడ్ స్పీకర్లపై నిషేధం ఉంటుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అభ్యర్థికి ఒక వాహనం అనుమతితో పాటు నలుగురు వ్యక్తులకు అనుమతి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం వంద మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు అయినా నిషేధమని, అలాగే ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్ నిషేధించినట్లు, తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు డ్రైడేగా ప్రకటించడం జరిగిందని, 11 వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుండి 13 వ తేదీ పోలింగ్ పూర్తయ్యేంత వరకు వైన్స్ షాప్స్, బార్లు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. 12 వ తేదీన పోలింగ్ పార్టీలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి అన్ని రకాల మెటీరియల్ తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున సాయంత్రం 6.00 గంటల లోపు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన వారికి చివరి నుండి స్లిప్పులు ఇచ్చి పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగడానికి స్వీప్ ప్రచార కార్యక్రమాలు చేపట్టామని, యువ ఓటర్లు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, వేసవి ఎండల దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద నీడ, త్రాగునీటి సదుపాయం, టాయిలెట్స్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ తదితర వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఓటు వేయడం అందరి బాధ్యత అని, పారదర్శకమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని, ఓటింగ్ శాతం పెరగడంలో సహకరించాలని మీడియా ముఖంగా విజప్తి చేస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి సోమవారం పోలింగ్ ముగిసే వరకు వైన్స్, బార్ లు మూసివేయుటకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. బల్క్ ఎస్ఎంఎస్ లు దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెట్టామన్నారు. జిల్లాకు సంబంధించి 1459 పోలింగ్ కేంద్రాలకు గాను 209 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 86 లోకేషన్లలో ఉన్నట్లు, ఈ కేంద్రాలలో సెంట్రల్ ఆర్మ్ రిజర్వు ఫోర్సు నియమించామన్నారు. కొత్త వారు, బయట వారు జిల్లాలో ఉంటే పంపిస్తామని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు సెలెన్స్ పీరియడ్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈ సందర్భంగా గోదాములు, ఫంక్షన్ హాల్సు, రిసార్ట్స్, ఫామ్ హౌజ్ లు తదితర చోట్ల నిఘా టీములు రైడ్స్ జరుపుతాయని, ప్రయివేటు పార్టీలకు అనుమతి లేదని, పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతి లేదని ఆయన తెలిపారు. 2391 మంది పోలీసులు, 6 కంపెనీల సిఐపీఎఫ్ బలగాలు బందోబస్తు విధుల్లో ఉంటాయన్నారు. 20 ప్రత్యేక టీములని శాంతిభద్రతల, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు తక్షణ చర్యలకు ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామని, అందరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ అన్నారు.

# మందడపు నాగయ్య దశదిన కార్యక్రమానికి హాజరైన సీపీఐ నాయకులు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మండలం పరిది లోని మల్లారం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మందడపు రామారావు తండ్రి మందడపు నాగయ్య దశదిన కార్యక్రమానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి హాజరై మందడపు నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందడపు నాగయ్య మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి, తోటరామాంజనేయులు సిపిఐ మధిర చింతకాని మండల కార్యదర్శులు ఓట్ల కొండల రావు పావులూరు మల్లికార్జున్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు కూచపూడి రవి చావమురళీకృష్ణ మడుపల్లి లక్ష్మణ్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వరావు మంగళగిరి రామాంజనేయులు అన్నవరపు సత్యనారాయణ మచ్చ వెంకటేశ్వరావు మచ్చ పద్మ సట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో బిజెపి కూటమి భారీ బైక్ ర్యాలీ

## బిజెపి టీడీపీ జనసేన ఎమ్మార్పిస్ కూటమి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నినాదాలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావు గెలుపు ను కాంక్షిస్తూ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో శనివారం మధిర పట్టణంలో భారి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బిజెపి టీడీపీ జనసేన ఎమ్మార్పిస్ కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్డీఏ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని నినాదిస్తూ ప్రతి ఒక్కరు కమలం గుర్తు పై ఓటు వెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో టీడీపీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి కాసిన నాగభూషణం, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు కుక్కల రాము, బీజేపీ నాయకులు మాదిరాజు సాయిరామ్, పగడాల నాగేంద్రబాబు, సుమంత్, సాయి,బియ్యవరపు రామకృష్ణ, నాగరాజు, మాదవసాయి, ఖాశి టీడీపీ నాయకులు మైనిడి జగన్,గద్దల ప్రకాశరావు,వేల్పుల కొండా, అనుమోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వనం వారి కృష్ణాపురంలో మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భట్టి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జీ మల్లెల అజయ్

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:**





తెలంగాణ రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క - నందిని దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకొని ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం లో మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వేంకటేశ్వర్లు ఇంటి వద్ద గ్రామ శాఖ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెళ్లి రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు అభిమానులు నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీమ్ భట్టి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జీ మల్లెల అజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు పొదిల తిరుపయ్య, మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వేంకటేశ్వర్లు, పనితి పాపారావు, తుళ్ళూరు జీవన్,కాకి వీరభద్రం, చెన్నూ అమ్మయ్య, బత్తిని పుల్లయ్య, ఏటుకూరి పిచ్చయ్య, నీరుకొండ మాధవరావు,షేక్ నూరు సాహెబ్, పొదిల నారాయణ, ఏటుకూరి శ్రీను, కోయ శ్రీను,పర్ణకోల నరేష్,దోమల కృష్ణ, దోమల వేంకటేశ్వర్లు, పరికిపల్లి శ్రీహరి, గుంపుల వెంకటేష్, ఆదినారాయణ, ముప్పారపు నాగయ్య,గుంపుల సత్యం, గుంపుల వెంకటి, కుమ్మరి కృష్ణ, వజ్రాల సతీష్, బాల, కాకి రాజు, కాకి సురేష్ పాల్గొన్నారు.

## బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పార్లమెంట్ కు పోటీ చేస్తున్నటు భారతీయ జనతా పార్టీ తాండ్ర వినోద రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ పెనుబల్లి మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి లు ఓరుగంటి రాము, బొమ్మ కంటి భవాని శంకర్, పేర్ల మహేష్, సత్యనారాయణ రెడ్డి, బూతు అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ఖాయం లింగాలరవిజోశ్యం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ వైరా మండలంలోని కొస్తాల మరియు పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని లింగాల రవికుమార్ అన్నారు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం సిద్ధిస్తుందని పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధిని సాధిస్తారని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని లింగాల రవికుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మంచాల జయరావు మద్దెల బాబురావు సుంకర ఆనందరావు కర్నే రాములు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతంతో పాడిగేదెలు మృతి

### యాతాల కుంటలో-7, తాళ్ళమడలో-1

### నష్టపరిహారం అందించి ఆదుకోవాలంటున్న బాధితులు





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ ఘాతంతో పాడిగేదెలు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం వచ్చిన గాలి వానకు విద్యుత్ తీగలు తెగి పడ్డాయని, శనివారం మేతకు వెళ్లిన పాడి గేదలు ఇంటికి తిరిగి రాకపోవడంతో వెళ్ళి చూడగా మృతి చెంది ఉన్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన ఏడు గేదెలు, తాళ్ళమడ గ్రామంలో ఒక పాడి గేదె మృతి చెందాయి. తమకు జీవనాధారమైన గేదెలు మృతి చెందడంతో తాము ఆర్థికంగా నష్టపోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (11) :**

మండల పరిధి లింగాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, మద్దినేని గోపాలరావు తాళ్ళ వెంకటేశ్వర్లు, మేకల సాంబశివరావు యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసాహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో వారు ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 13 వ, తారీకు నాడు జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి ఎన్నికల గుర్తు హస్తం అంటూ అట్టి హస్తం గుర్తు పై ప్రతీ ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి రఘు రాంరెడ్డిని పార్లమెంట్ కు పంపి మన ప్రతీ ఒక్కరి సమస్య పై పోరాడడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, మద్దినేని లోకేష్ మద్దినేని గోపాలరావు, దేవరపల్లి శ్రీనివాసరావు, మద్దినేని శ్రీనివాసరావు, మట్టూరి కృష్ణయ్య,తాళ్ళ వెంకటేశ్వర్లు, మేకల సాంబశివరావు, మేకల కరుణాకర్రావు,మేకల సురేష్, మేకల నరసింహారావు, మేకల లాజరు, మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిమెంట్ రాళ్లు మీదపడి వ్యక్తి మృతి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :**




సిమెంటు రాళ్ల లోడ్ తో వెళుతున్న ట్రాక్టర్ పై నుండి సిమెంటు రాళ్లు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని ములుగుమాడు, సఖినవీడు గ్రామాల మధ్య జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంపలగూడెం మండలానికి చెందిన కొంగల సుధాకర్(35) సెంట్రింగ్ మేస్త్రి గా పనిచేస్తూన్నాడు.సఖినవీడు గ్రామంలో భవన నిర్మాణ పనులు చేస్తున్న కూలీలకు సామాన్లు తీసుకువెళ్లే క్రమంలో ఎర్రుపాలెం గ్రామానికి చెందిన బిస్మిల్లా బ్రిక్స్ కంపెనీ కి చెందిన ట్రాక్టర్ సిమెంట్ రాళు వేసుకొని ఇనగాలి గ్రామం వైపు వెళ్తుండగా సిమెంట్ రాళ్లు ప్రక్కనే టూ వీలర్ పై వెళుతున్న సుధాకర్ తలపై పడి తీవ్ర గాయాలు కావడంతో మధిర ఆసుపత్రికి తరలిస్తుండగా సుధాకర్ మృతి చెందాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని స్థానిక పోలీసులు సందర్శించి సంఘటన వివరాలను తెలుసుకొని కేసు నమోదు చేశారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి,పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 80కుటుంబాలు వారు చేరారు.వారికీ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీకండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.మధిర మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తలుపుల విజయ్ బాబు,మాజీ ఉప సర్పంచ్ కొవ్వూరు కృష్ణ,కురవటి రామారావు, అందకూరి క్రాంతి,కలక రామారావు, వెంకటేశ్వర్లు, మనోహర్, తిరిజమ్మ, తరుణ్,బాలకృష్ణ, జంగాసామెల్, కూరపాటి ఎసురత్నం, జయరావు,మారతమ్మ తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూరపాటి సుందరమ్మ, కోటేశ్వరరావు, ఎంపీటీసీ కూరపాటి యశోద,మాజీ ఉప సర్పంచ్ అయిలూరి నాగిరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు ముంగి ఓబయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహ రావు,శీలం శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు అనుమోలు కృష్ణారావు,దేవరకొండ రాజీవ్ గాంధీ,మాజీ ఎంపీటీసీ ముక్కర చిన్న లక్ష్మారెడ్డి,శీలం అక్కమ్మ, శీలం రామిరెడ్డి,ముక్కర రామకృష్ణ రెడ్డి,సోషల్ మీడియా నియోజకవర్గం కన్వీనర్ కూరపాటి ప్రవీణ్ కుమార్,పార్సపు ప్రసాద్, పుల్లారావు,రమేష్, సుమంత్, పవన్, కమలాకర్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాబా దర్శనం కోసం బయల్దేరిన భార్య భర్తలు.. అనంత లోకాలకు భార్య... భర్త వైద్యశాలకు



### రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే11) సింగరేణి గ్రామంలోని మండల అభివృద్ధి కార్యాలయం దగ్గరలో రోడ్డు ప్రమాదం మహిళ మృతి.రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలో శనివారం, చోటుచేసుకుంది. స్థానికులు, పలువురు వాహనదారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి క్రాస్ రోడ్ కు చెందిన చింతా రాజేంద్రప్రసాద్ (మోటార్ సైకిల్ మెకానిక్,చింతా లక్ష్మి (34) దంపతులుసింగరేణి గ్రామంలోని సాయిబాబా ఆలయానికి పూజల నిమిత్తం ద్విచక్ర వాహనంపై సింగరేణి గ్రామానికి బయలుదేరారు.ఈ క్రమంలో కారేపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో కారేపల్లి నుండి క్రాస్ రోడ్ వైపు వెళ్తున్న మోటార్ సైకిల్,వీరి మోటార్ సైకిల్ రెండూ ఢీకొన్నాయి.ప్రమాదవశాత్తు చింతా లక్ష్మి మోటార్ సైకిల్ పై నుండి క్రింద పడడంతో వెనుక నుండి వస్తున్న మరో వాహనం ఆమె ఎదురుముపై నుండి వెళ్లడంతో,రక్తస్రావంతో పాటు తీవ్ర గాయాలు అయ్యాయి.ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో డాక్టర్ చూస్తుండగానే నాకు శ్వాస అందట్లేదని డాక్టర్ గారితో చెప్తుండగానే అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగిందని డాక్టర్ తెలిపారు.చింతా లక్ష్మిని చికిత్స నిమిత్తం సింగరేణి ప్రాథమిక వైద్యశాలకి తరలించగా,చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్ భూక్యా సురేష్ తెలిపారు.ఈ దంపతులకు ఒక చిన్న పాప,బాబు ఉన్నారు.గాయాలైన లక్ష్మి భర్త రాజేంద్ర ప్రసాద్ ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎన్.రాజారామ్ తెలిపారు.కాగా అందరితో కలుపుగోలుగా ఉండే లక్ష్మి మృతితో కారేపల్లి క్రాస్ రోడ్ లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కేసీఆర్ ది పదవీ వ్యామోహం..



**మా సర్కార్ ను కూలుస్తానంటావా..?**
**ఈ లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు.. జాగ్రత్తా**

**బీఆర్ఎస్, బీజేపీ ఒక తాను ముక్కలే..**

**ఈసారి కేంద్రంలో బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది**

**హిందువుల తాళిబొట్లు ముస్లింలకు ఇస్తామంటూ దుష్ప్రచారం**

**కాంగ్రెస్ మత రాజకీయాలు చేయదు.. సెక్యులర్ నినాదం**

**జైల్లో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు బీజేపీతో కేసీఆర్ ..లాలూచీ**

**నామాను.. కేంద్ర మంత్రిని ఎలా చేస్తావు ?**

**ఖమ్మంలో ఆయనకు కనీసం డిపాజిట్ కూడా రాదు..**

**గత పాలకుల తప్పిదాలతోనే.. నేటి ఈ నీటి కష్టాలు**

**రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం..రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాశీ**

**కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో రెవెన్యూ మంత్రి పొంగలేటి**

**ఖమ్మం, సూర్య బ్యూరో**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది పదవీ వ్యామోహం అని, ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించినా ఇంకా బుద్ధి రాలేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలూ ఒక తాను ముక్కలేనని విమర్శించారు. ఎన్నికల ప్రచార చివరి రోజైన శనివారం కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాశీ రెడ్డి, మిత్రపక్ష పార్టీల నాయకులతో కలిసి కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్వాకశీతోనే నేడు రాష్ట్రంలో నీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. కేసీఆర్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే మాట్లాడతారని చెప్పారు. ఆయన హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు.. ఆ ప్రభుత్వ కాలంలోనే కుంగిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పగటిపూటేమో బీజేపీపై విమర్శలు చేస్తూ.. రాత్రి అయ్యాక ఆ పార్టీ పెద్దలతో కూర్చొని.. మంతనాలు జరుపుతారని తెలిపారు. నిరుద్యోగుల బాధ, రైతుల కష్టాలు, మహిళాల ఆవేదన ఎప్పుడూ పట్టించుకోలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఘోరంగా ఓడిపోయి, సొంత నియోజకవర్గంలో కూడా గెలవలేక ఫామ్ హౌస్ కే పరిమితమయ్యాడని అన్నారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కర్రుని ఎర్రగా కాల్చి వాత పెట్టడం ఖాయమని విమర్శించారు.

**పదివేల పుస్తకాలు చదివిందంట.. అసెంబ్లీ కేమో రాడంట**

రూ. 1,000 కోట్లు ఖర్చుపెట్టి.. జాతీయ పార్టీ కోసం దుబారా చేశాడని, ఇక్కడి ప్రజల సొమ్మును పట్టుకెళ్ళి పొరుగు రాష్ట్రాలలో ప్రచార ఆర్భాటంతో వృథా చేశాడని మంత్రి పొంగులేటి అన్నారు.పదివేల పుస్తకాలు చదివినా.. అని గొప్పలు చెప్పుకునే ఓ మేధావి.. అసెంబ్లీకి ఎందుకు రావు అని ప్రశ్నించారు. స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించినా.. తుంటి విరిగిందని సాకు చెబుతూ హైదరాబాద్ లో తన ఇంటి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అసెంబ్లీకి రాలేదు కానీ.. బస్సు యాత్ర పేరిట కర్ర పట్టుకుని .. జిల్లాలు దాటి ఎలా తిరుగుతున్నావని విమర్శించారు. నల్లగొండ, ఖమ్మం మీటింగ్ లకు రావడానికి.. తుంటి నొప్పి రాలేదా దొరా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తానంటూ.. వాగారని, ప్రజా ప్రభుత్వాన్ని టచ్ కూడా చేయలేరని పొంగులేటి అన్నారు.

**కాళేశ్వరం పై నోరు మెదపడు..**

కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే ఎవరూ కట్టలేరని కేసీఆర్ గొప్పలు చెప్పాడని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీటలు వారి కుంగిపోయిందని, ఆ ప్రాజెక్టులో నీరు కిందికి లీక్ అయిపోతుంటే.. కనీసశీ స్పందించలేదని మంత్రి పొంగలేటి అన్నారు. లక్షలాది మంది రైతుల పంటలు ఎండిపోతున్నా, వారి తప్పులకు ప్రజలకు ఎక్కడ క్షమాపణ చెప్పాల్సి వస్తుందోనని, కాంగ్రెస్ వచ్చింది తాగునీటి కష్టాలు వచ్చాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను వృథా చేయడమే కాదు.. కృష్ణా జలాలను పొరుగు రాష్ట్రం ఆంధ్రాకు మళ్ళించి.. మన రైతులను గోసపెట్టాడని తెలిపారు. ఆ నిందను కప్పిపుచ్చుకొని.. కాంగ్రెస్ ప్రభుత్వం పై నెడుతున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బస్సు యాత్రలో కాళేశ్వరం.. కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ కి ఆరు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా దానిని పరిశీలించే ధైర్యం చేయలేదని విమర్శించారు.



**జైల్లో ఉన్న బిడ్డను, దోచుకున్న ఆస్తులను కాపాడుకునేందుకు బీజేపీతో చీకటి ఒప్పందం**

ఖమ్మం పర్యటనకు వచ్చి నామాను గెలిపిస్తే కేంద్రమంత్రిని చేస్తానని అన్నాడని, బీజేపీతో వారి బంధం బయట పెట్టుకున్నాడని మంత్రి పొంగులేటి తెలిపారు. నామాకు ఇక్కడ డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. మీ జాతీయ పార్టీ ఏమైంది చంద్రశేఖర రావూ..? అంటూ ప్రశ్నించారు. 540 స్థానాల్లో అభ్యర్థులు నిలబెట్టే దమ్ము ఆయనకు లేదని, తమ ఇండియా కూటమిలో కనీసం వేలు కూడా పెట్టనివ్వమని హెచ్చరించారు. ఢిల్లీ లికర్ స్కాం లో ఇరుక్కొని జైల్లో ఉన్న తన బిడ్డను కాపాడుకునేందుకు..

ధరణి ఆసరాగా..హైదరాబాద్ చుట్టుపక్కల దోచుకున్న వందల ఎకరాలు, ప్రాజెక్టుల ద్వారా దాచుకున్న వందల కోట్లను కాపాడుకునేందుకు..బీజేపీ పెద్దలతో రాత్రిపూట చీకటి ఒప్పందం చేసుకుంటున్నారని విమర్శించారు.

హిందువుల మంగళసూత్రాలు తెంచి ముస్లింలకు ఇస్తారని దుష్ప్రచారం..

ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలో ఉందని, ఈసారి గనక మోదీ పొరపాటున వస్తే.. రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేస్తారని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీజేపీ పెద్దలు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. హిందువుల తాళిబొట్లు తెంచి ముస్లిం, క్రైస్తవ మహిళలకు ఇస్తారని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాముల వారి పేరిట కూడా.. రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు.బీజేపీని ప్రజలు నమ్మొద్దని, త్యాగాల కుటుంబమైన రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని అన్నారు. బీజేపీ లాగా మనకు మత రాజకీయాలు తెలియదని, మన మతం కాంగ్రెస్ మతం అని, ప్రజలందరి సంక్షేమం కోరే సెక్యులర్ మతం అని పొంగులేటి అన్నారు. ఇండియా కూటమి ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని.. రాహుల్ తల్చుకుంటే గతంలోని రెండుసార్లు ప్రధాని అయ్యే వారిని, ఈసారి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ ని ప్రధాని చేసుకుందామని, ఇక్కడ మన రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

**4.50లక్షల ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకుందాం..**

ఈ మొదటి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకుందామని, ఎన్నికల కోడ్ ముగిశాక తాను, మంత్రులు స్వయంగా భూమి పూజ కార్యక్రమాలకు హాజరవుతారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఏ పల్లెలో కూడా ఇల్లు, ఇంటి స్థలం లేని పేదవారు లేకుండా కాంగ్రెస్ పరిపాలన ఉంటుందని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమంలో.. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, టీడీపీ నేత కూరపాటి వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, సీపీఐ నాయకులు జానీ తదితరులు పాల్గొన్నారు.

---

## కారేపల్లి సాయి మందిరంలో లక్షపుష్పార్చన..

**నేడు అన్నదానం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లిమే11) సాయిమందిరంలో నిర్వహిస్తున్న వార్షికోత్సవాలలో భాగంగా శనివారం లక్షపుష్పార్చన, అష్టోతర శత కళాశార్చన నిర్వహించారు.అలయ అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో భక్తులతో పుష్పార్చన జరిపారు. అలయంలో సాయి చాలీసా,హనుమాన్ చాలీసాను నిర్వహించారు. సాయి ఆలయ వారికోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులతో కిక్కిరిసింది.వార్షికోత్సవాల చివరి రోజు ఆదివారం మూల మంత్ర హెూమాలు, పుర్ణాహుతి,ఆలయ శిఖరాభిషేకం తో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ కమిటీ తెలిపింది.




## చే జిక్కించుకునే జోష్..

**కాంగ్రెస్ శ్రేణులతో**

**జన సంద్రమైన..ఖమ్మం**

**కదం తొక్కిన కమ్యూనిస్టులు,**

**కదిలొచ్చిన తెలుగు తమ్ముళ్లు**

**ఖమ్మం, సూర్య బ్యూరో**

భారీ బైక్ ర్యాలీతో విజయ వంతంగా ముగిసిన కాంగ్రెస్ ప్రచార..పర్వం ఎటు చూసినా జనమే.. కదన ఉత్సాహంతో కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులమయమే. మేమున్నాం.. మీ భారీ విజయంలో బాసటగా నిలుస్తాం అంటూ.. చేయి.. చేయి కలిపిన కమ్యూనిస్టులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ఖమ్మం.. జన గుమ్మ మై శనివారం పులకించింది. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ.. వందలాది బైకులతో.. ఆయా పార్టీల జెండాలను రెపరెపలాడిస్తూ చేపట్టిన ర్యాలీ కొత్త ఊపు నింపింది. ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల నుంచి మొదలై ఎన్టీఆర్ సర్కిల్ వరకు.. నగరంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ ఆర్ కళాశాల ఎదుట ప్రధాన రహదారిపై ఈ బైక్ ర్యాలీ శనివారం సాయంత్రం ఆరంభమైంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డి హాజరై లాంఛనంగా ప్రారంభించారు. రెట్టించిన ఉత్సాహంతో వందలాది బైకులు.. రయ్ న ముందుకు దూసుకుపోతుండగా.. శ్రేణులు కాంగ్రెస్ నినాదాలతో హెూరెత్తించారు. ఈ ప్రదర్శన ఇల్లెందు క్రాస్ రోడ్, వీఆర్ కే సిల్క్స్, మమత మార్గం, చెరువు బజార్, చర్చి కాంపౌండ్, శ్రీనివాస నగర్, వ్యవసాయ మార్కెట్, పీఎస్ఆర్ మార్గ్, కాల్వొడ్డు, మయూరి సెంటర్, బస్ డిపో, రాపర్తి నగర్ మీదుగా సాగి.. ఎన్టీఆర్ సర్కిల్లో ముగిసింది. ఎన్నికల నియమావళిని పాటిస్తూ.. నిర్దేశించిన సమయంలోపు విజయవంతం చేశారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. మంత్రులు, కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, వామపక్ష, టీడీపీ నాయకులు అందరికీ అభివాదం చేస్తూ.. మరింత ఉత్సాహం నింపారు. రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందా%శీ%.. ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసుకుందామని అన్నారు. ఈనెల 13వ తేదీన అందరూ బాధ్యతగా తమ తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి.. హస్తం గుర్తుపై ఓటేసి.. ఘన విజయాన్ని అందించాలని కోరారు.



### కురుమ యాదవుల సమగ్ర అభివృద్ధికి రామ సహాయం

# రఘురాం రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలి

**-డిసిసిబి డైరెక్టర్**

**-మేకల మల్లిబాబు యాదవ్, గుమ్మ రోశయ్య, సిపిఐ పుచ్చకాయల వెంకటేశ్వర్లు, సిపిఎం తుషాకుల లింగయ్య హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం జిల్లా కురుమ యాదవ సమగ్రాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మనందరి ఆపద్బాంధవుడు పొంగులేటి శీనన్న వియ్యంకుడు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని హస్తం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని డిసిసిబి డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.పొంగులేటి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మల్లి బాబు యాదవ్ అధ్యక్షతన రఘురాం రెడ్డి గెలుపు కొరకు నిర్వహించిన ఖమ్మం జిల్లా యాదవ సంఘం సమావేశంలో జిల్లా నలుమూలల నుండి కురుమ యాదవ సంఘం ప్రతినిధులు, గుమ్మ రోశయ్య, వామపక్షాల ప్రతినిధులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు తుషాకుల లింగయ్య, గూదె భద్రయ్య, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కురుమ యాదవుల్ని గుర్తించిదని,గొర్రెల సంఘాలుగా ఏర్పాటు చేసి, ఫెడరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బంది తో కేంద్రం నుండి ఎన్సీడీసీ నిధులను తెప్పించి అన్ని బిసి కులాల కంటే ప్రత్యేక గుర్తింపును కాంగ్రెస్ పార్టీ కల్పించిందని, ఇతర బీసీ కులాల వృత్తులే కాకుండా ఉచిత విద్యుత్ తో వ్యవసాయం, రైతు రుణమాఫీ, 60 సంవత్సరం ప్రతి ఒక్కరికి పెన్షన్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వైద్యపరంగా 108 ఆరోగ్యశ్రీ, భూముల రేట్లు పెరిగి రియల్ ఎస్టేట్ లాంటి అన్ని రంగాలుకాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగాయని, వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కురుమ యాదవులను నమ్మించి డీడీలు కట్టించుకుని నమ్మకద్రోహంతో మోసం చేసిందని, బిసి బంధు ద్వారా బీసీలను దళిత బందు ద్వారా దళితులను ఇప్పటివరకు హామీలుఇవ్వడం తప్ప బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తెలంగాణ వచ్చినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కుటుంబ పాలనతో దోచుకుని అప్పుల తెలంగాణగా కెసిఆర్ చేశారని విమర్శించారు.ఇకపోతే మనందరి దైవమైన శ్రీరాముడి పేరు చెప్పుకొని, హిందూ మతాన్ని అడ్డుపెట్టుకుని ప్రపంచంలోనే అతిపెద్ద లౌకిక రాజ్యం, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడే మన భారతదేశాన్ని ముక్కలు చెక్కలుగా, చేసి, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం హయాంలో దేశ సంపదను కొంతమంది స్వార్థం కోసం వారి చేతిలో పెట్టి, ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, గ్యాస్ డీజిల్ పెట్రోల్, ప్రజల నిత్యవసర వస్తువులు లాంటి వాటికి ధరలు పెంచడం జరిగిందని, జీఎస్టీ పేరుతో అధిక పన్నులు వసూలు చేయడం జరిగిందని ఎలాంటి అభివృద్ధి జరగలేదని, బిజెపి బి ఆర్ ఎస్ రెండు ఒకటేనని విమర్శించారు, గతంలో రాజకీయంగా ఎన్ని అభిప్రాయ బేధాలు ఉన్నా దేశం అభివృద్ధికోసం కాంగ్రెస్ కమ్యూనిస్టులు కృషి చేశారని ఆనాటి రోజులు మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించడానికి మనమంతా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పుచ్చకాయల కృష్ణ,ఎనుముల రాము,మూడు ముంతల గంగరాజు, చేతుల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, కాసు మల్లేష్ మంద నాగేశ్వరరావు మల్లాది గోపి, పల్లెబోయిన శ్రీనివాస్ వాకదాని కన్నయ్య, , దుబాకుల వెంకటేశ్వర్లు,సత్తి వెంకన్న, కాలసాని నర్సింహారావు,బాతుల సుధాకర్,భరిగల ఉపేందర్,దొడ్డి సాంబయ్య, జోనబోయిన పాపయ్య,వెన్నవెల్లి వీరయ్య, వెన్నవెల్లి రాములు,ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలు, ఉద్యమాలతోనే సామాజిక న్యాయం

**-ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్, డాక్టర్ అయేషా సుల్తానా**





**ఖమ్మం, మే 11 :సూర్య (మేజర్ న్యూస్):**
ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందటమే కాకుండా పలు పోరాటాలు ఉద్యమాల ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధించగల రని , తద్వారా తమ సాధికారత నూ పిలుపుకోగలరని ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ , సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ ప్రభంజన యాదవ్ , జాతీయ మానవ హక్కులు , న్యాయ కమిషన్ సభ్యు రాలు, జమాతే ఇస్లామీ హింద్ మెంబర్ డాక్టర్ ఆయేషా సుల్తానా అన్నారు . శనివారం ఖమ్మంలోని హొటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన " సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర " అంశంపై సదస్సు లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ మాట్లాడుతూ ఆర్యుల రాకతోనే భారత ఉపఖండంలోని మహిళల విలువలు తగ్గి అసమానతలకు గురయరని తెలిపారు. ఇందులో ఆర్య బ్రాహ్మణుల పాత్ర కీలక మన్నారు. ఆర్యల కన్నా ముందు భారత ఉపఖండంలో మాతృ స్వామిక వ్యవస్థ ఉందని , ఆనాడు మహిళా సాధికారత ఉచ్ఛ దశ ఉండేదని తెలి పారు. నేటి అసమానతలు చేదించి, మహిళలు తిరిగి తమ సాధికారత నిలుపు కోవాలంటే, సామాజిక న్యాయం సాధించాలంటే పోరాటాలు, ఉద్యమాలు చేయాలని , అందుకు తమ ఇంటినుంచి మొదటి అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినిగించుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కల్పనలో ఓటు హక్కు కూడా ఒక ముఖ్యమైన భాగం అన్నారు. విద్య ఉపాధి హార్దిక సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే , సామాజిక న్యాయం తో పాటు మహిళా సాధికారత సాధ్యమన్నారు. దేశ సమైక్యత , సమగ్రత , మన రాజ్యాంగం , లౌకికత కాపాడే ప్రగతిశీల , ప్రజాస్వామ్య శక్తులకు ,వాదులకు ఓటు వేయాల్సిన అవ సరం ఉందన్నారు. వీర నారీమ ణుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె వి.కృష్ణారావు , రిటైర్ సీఐ నాగయ్య లు ప్రసంగించగా సమితి అధ్యక్షురాలు భు ఖ్య ఉపేంద్ర బా యి , సమితి నాయకులు జ్యోతి కృష్ణవేణి అల్లూరి నాగలక్ష్మి త్రివేణి ఉష పావని శృతి దినకుమారి ధనలక్ష్మి కల్పన స్వరూప రాణి లలిత ఝాన్సీ రాణి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , నాయ కులు జగదీష్ , విజయ్ కుమార్ ,రవీందర్ నాయక్ ,వీరన్న నాయక్ , అనిల్ నాయక్ , పాషా ,సురేష్ శ్రీను ,రమేష్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.రఘురాం రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి.



# సౌకర్యాల పట్ల నిర్లక్ష్యంను సహించం

**-కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి,ఎంపీడీఓ యం.యర్రయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పోలింగ్ కేంద్రాల లో కనీస సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం ను సహించేది లేదని మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని సుర్దేపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం ను శనివారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల పై సౌకర్యాల ను స్వయంగా పరిశీలించారు.పోలింగ్ రోజున వచ్చే అధికారులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని అన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని అన్నారు.గదులు చీకటి గా ఉండకుండా వెలుతూరు ఉండేలా చూడాలని అన్నారు.తాగునీటి సౌకర్యం పోలింగ్ నిర్వహణ ఇతరత్రా సౌకర్యాల పట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెకోరియల్ అధికారి. ఇరిగేషన్ డిఈఈ మన్మధరావు,పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు

**-బిజెపి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
బీజేపీ గెలుపు ను ఏ శక్తి అడ్డుకోలేదని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. అభ్యర్థి తాంద్ర వినోద్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మూడో సారి మోడీ ప్రధాని కావటం ఖాయమని అన్నారు. హమీలు అమలు చేయలేని కాంగ్రెస్ కు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.

ప్రజా సమస్యలను విస్మరించిన బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేది ఒక్క బీజేపీ తోనే అన్నారు.కేంద్ర సంక్షేమ పథకాలు మరిన్ని కొనసాగాలంటే బీజేపీ ని బలపర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శి లు కృష్ణారావు,పాగర్తి సుధాకర్, షర్ఫుద్దీన్. సూరిబాబు, సయ్యద్ మోహినుద్దీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు తోళ్ల సురేష్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. మండలం లోని మోటాపురం గ్రామంలో జిల్లా నాయకురాలు చావా గిరిజా లక్ష్మిఇం టింటా ప్రచారం నిర్వహించారు.బిజెపిని గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ శ్రేణులకు చావా శివరామకృష్ణ (శివన్న) పిలుపు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గారిని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివరామకృష్ణ ( శివన్న) కోరారు. పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన బీజేపీ తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశ ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు BRS పార్టీకి బుద్ది చెప్పారని ఈ ఎన్నికల్లో బీజేపీని కూడా ఇంటికి సాగనంపుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే కొన్ని నెర వేర్చిందన్నారు.ఆగస్టు లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తు ఒదని ఆయన చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం గా పనిచేసి రామసహాయం రఘురాం రెడ్డి గారిని ఈవీయం నెంబర్ 3పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డినీ గెలిపించాలి

**-జిల్లా రైతు సమన్వయ కమిటీ నాయకులు- నల్లమల వెంకటేశ్వర రావు**



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి నీ గెలిపించాలని జిల్లా రైతు సమన్వయ కమిటీ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు సమన్వయ కమిటీ క్యాంపెయి నింగ్ లో భాగంగా ఎరుపాలెం మండలంలో రాజుల దేవరపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఇంటి వద్ద శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ,సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ప్రజలు రఘురాం రెడ్డి కి భారీ మెజార్టీ అందిస్తారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి మధిర నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తీసుకురావాలని అన్నారు . గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు . కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్,సిపిఐ జిల్లా కిసాన్ నాయకులు దొండపాటి రమేష్, రాష్ట్ర నాయకులు బొబ్బి ళ్ల పాటి నగేష్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగిరెడ్డి, మండల నాయకులు అనుమోలు కృష్ణారావు, శీలం వెంకట్రామిరెడ్డి, మహిళ నాయకులు వేమిరెడ్డి త్రివేణి యన్నం పిచ్చిరెడ్డి, నియోజవర్గం యూత్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, ఎస్సీ సెల్ దేవరకొండ శ్రీను , గుడేటి బాబురావు, బొబ్బిళ్ళ పాటి బాబురావు, దుద్దుకూరు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ హితం, సమైక్యత, సమగ్రత, లౌకిక కత....

**-రాజ్యాంగం, ప్రజాస్వామ్యం , రిజర్వేషన్ల పరిరక్షణకు ...కాంగ్రెస్ పార్టీ కే మద్దతు : ఖమ్మం రూరల్ మండలం ముస్లిం జేఏసీ ప్రకటన**

**-కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామా సహాయం రఘురాంరెడ్డి కూ ఓటు వేయాలని పిలుపు**



**ఖమ్మం మే 11 : సూర్య మేజర్ న్యూస్**
ప్రస్తుతం దేశంలో రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలు అత్యంత సంక్లిష్టంగా తయారయ్యాయని, గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన పగ్గాలు చేపట్టిన భారతీయ జనతా పార్టీ వల్ల దేశ మనుగడ, దేశ ప్రతిష్ట, దేశ హితం, సమైక్యత సమగ్రత, లౌకికత, మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం , మన రిజర్వేషన్ల పరిరక్షణకు .... కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని... అందుకే ఈ పార్ల మెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ కే మద్దతు ఇవ్వాలని నిర్ణయించు కున్నట్లు ఖమ్మం రూరల్ మండల ముస్లిం జే ఏ సీ ప్రకటించించింది . శని వారం స్తానిక కోదాడ క్రాస్ రోడ్ లో ఖమ్మం రూరల్ ముస్లిం జే ఏ సి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జే ఏ సి నాయకుడు షేక్. నజిరుద్దీన్ మాట్లాడుతూ ఈ నేపద్యంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామా సహాయం రఘురాం రెడ్డి కీ ఓటు వేయాలని పిలుపు ఇచ్చారు. మరో జే ఏ సి నాయకుడు రషీద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు మాత్రమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ లు సైతం ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామా సహాయం రఘురాం రెడ్డి కూ మద్దతు పలుకాలని పేర్కొన్నారు. జే ఏ సి నాయకుడు జబ్బార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు పలకడం మాత్రమే కాకుండా బహుజనులు అత్యధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి , కాంగ్రెస్ అభ్యర్థి రామా సహాయం రఘురాం రెడ్డి కూ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. జే ఏ సి నాయకుడు జావిద్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చందు, యాసిన్, హుస్సెన్, ఎండి. ఫయాజ్ , మౌలాలి, మస్తాన్, నజీర్, పాష, వాజిద్ , ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా...వినోద్ రావు



**కొణిజర్ల, సూర్య (మేజర్ న్యూస్)..**
ఈ నెల 13న జరగబోవు పార్లమెంట్ ఎన్నికలలో పోటీచేస్తున్న బిజెపి పార్టీ కమలం గుర్తుపై ఓటు వేయాలని ఆపార్టీ అభ్యర్థి తాండ్ర.వినోద్ రావు విజ్ఞప్తి చేశారు. మండ లంలో శనివారం ఏర్పాటు చేసిన రోడ్ షో ప్రచార కార్యక్రమం సందర్భంగా ముందుగా తనికెళ్ల గ్రామంలోని శివలయం వద్ద మండలాధ్యక్షులు తుప్పతి.మల్లిఖార్జున్ రావు ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమలో వినోద్ రావు పాల్గొని పూజలు చేశారు అందరూ సుభిక్షంగా ఉండాలని దేవుణ్ణి వేడుకున్నారు.అనంతరం ఆలయ వద్దకు చేరుకున్న కార్యకర్తలు తమ నాయకుని గెలిపించి దేశంలో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని కోరుతూ జై జై లు కొడుతూ కేరింతలు కొట్టారు. టిడిపి,బిజెపి కార్యకర్తల నడుమ అక్కడి ప్రారంభమైన బైక్ ర్యాలీ గ్రామ%శీ%లో కలయా తిరిగి అమ్మపాలెం, రాజ్యతండా చిన్నగోపతి మీదిగా పెద్దగోపతి, పెద్దమునగాల, కొండవనమాల, చిన్నమునగాల, కచారం ,గోపవరం, లింగ గూడెంలో ప్రచారం కొనసాగుతూ కొణిజేర్లకు చేరుకుంది.ఈ సందర్భ ంగా అభ్యర్థి తాండ్ర.వినోద్ రావు పలుచోట్ల మాట్లాడుతూ...కేంద్రంలో బీజేపీ పార్టీ 10 సమత్స రాలు గా పాలించిన సందర్భంలో తెలంగాణ ర్రాష్టాన్ని కోట్ల రూపా యల నిధులు అందిం చిందని, గ్రామాలలో మౌలిక వసతులు కేంద్ర నిధుల ద్వారానే ఏర్పాటు చేశార న్నారని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా ప్రజానీకం బీజేపీ పార్టీ అభ్యర్దినైన నాకు కమలం పువ్వు గుర్తుపై ఒక్కసారి ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తే జిల్లా అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని అన్నారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి,అడ్వకేట్ బండారు. నరేష్,వైరా ఇంచార్జి నెల్లూరి.కొటేశ్వరావు, కొల్లి.సుధాకర్,సైదులు, నోముల.జనార్దన్,బత్తిన్ని. వెంకట్రామయ్య, దానియేలు, బండారు.మధు కృష్ణ,చిర్ర.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిసి నోడల్ అధికారి నిర్లక్ష్యం

**-ఎన్నికల కేంద్రంలో పార్టీ గుర్తులు, -ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన కార్యదర్శి**

**-ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి**






**కూసుమంచి సూర్య మేజన్ న్యూస్....**
ఆవు చెలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా ఉంది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారి వ్యవహారం .కూసుమంచి మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతున్నా సరే సంబంధిత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవు.మల్లాయిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయం ఎదురుగానే బహిరంగంగా రాజకీయ పార్టీల ఎన్నికల గుర్తులు గోడ రాతలు దర్శనమిస్తున్న సరే స్థానిక పంచాయితీ కార్యదర్శి వాకధాని వెంకన్న తొలగించలేదు.దీనికి తోడు పోలింగ్ బూత్ 209 ఎన్నికల కేంద్రంలో బయటకి కనిపిస్తున్న బిజెపి గుర్తును సైతం తీసివేయలేదు.పంచాయితీ కార్యదర్శిలను సమన్వయం చేస్తూ ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేసేలా పర్యవేక్షణ చేయాల్సిన ఎంపీడీఓ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి నిర్లక్ష్యం కారణంగానే కార్యదర్శి వెంకన్న విధుల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో ఎన్నికల గుర్తులను తొలగించకుండా ఉంచడం పై ప్రజల్లో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామ స్థాయిలో ప్రజలకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించాల్సిన అధికారులే దారి తప్పితే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విపి గౌతమ్ స్పందించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేయడంలో విఫలమైన మండల ఎంసిసి అధికారి పై చర్యలు తీసుకుని ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖమ్మం ఓటర్లకు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు లేఖ

**-దేశ రక్షణ, అభివృద్ధి, మన పిల్లల భవిష్యత్ కోసం 4 మాటలు...**

**-రాజకీయాలకు, పార్టీలకు, మతాలకు అతీతంగా కమలం గుర్తుకు ఓటు వెయ్యండి**



చైతన్యవంతులైన
ఖమ్మం పార్లమెంట్ ఓటరు మహాశయులారా, నమస్కారం.
నేను మీ తాండ్ర వినోద్ రావును.
ప్రచార పర్వం ముగుస్తున్న సందర్భంగా
మీతో నాలుగు మాటలు పంచుకోవడానికి ఈ లేఖ రాస్తున్నాను.

1) నాలుగు నెలలుగా గ్రామగ్రామాన తిరుగుతూ మీ దగ్గరకు వచ్చినప్పుడు మీరు చూపిన ప్రేమ, ఆదరణ లకు ధన్యవాదాలు. మోడీ గారి మీద, వారి సైనికుడిగా నా మీద మీకున్న ప్రేమ మరువలేనివి. ఎన్ డీ ఏ పక్షాలు తెలుగుదేశం, జనసేన, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పీ ఎస్) బలపరిచిన ఖమ్మం అభ్యర్థిగా...ఈ గడ్డ బిడ్డగా మీకు సేవ చేసి మీ రుణం తీర్చుకుంటానని అయోధ్య బాల రాముడి సాక్షిగా మాట ఇస్తున్నాను.

2) దేశ సేవే జీవితమైన నరేంద్ర మోడీ గారి నమ్మకస్తుడైన సైనికుడిని నేను. రామరాజ్యం స్థాపనే మా లక్ష్యం.

సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన మహా నేత అన్న నందమూరి తారక రామారావు గారు, గొప్ప విజనరీ నారా చంద్రబాబు గారు నాకు స్ఫూర్తి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారు, పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగ గారు నాకు ప్రేరణ. మీరు నాకు వేసే ఓటు వారికి వేసినట్టు...దేశ భద్రతకు, అభివృద్ధికి వేసినట్టు.

3) మూడో విషయం. నాన్ లోకల్ నేతలు ఖమ్మం మీద కన్నేయడం అలవాటు అయ్యింది. వియ్యంకుడి కోటాలో సీటు కొట్టేసి ఏసీ గదులకు పరిమితమయ్యారు. వారు ప్రజల్లోకి రాలేదు. బైటి మనసమస్యలుఏమితెలుస్తాయి, మీరే ఆలోచించండి. వారికి అభివృద్ధి విజన్ లేదు. వారి విజన్ మొత్తం కుటుంబ పాలన, వ్యాపార విస్తరణ మాత్రమే. తస్మాత్ జాగ్రత్త. కరపత్రాల్లో విజన్ డాక్యుమెంట్ లిఖిత పూర్వకంగా ప్రకటించింది నేనే. మీ పట్ల నా కమిట్మెంట్ అది. దానికి కట్టుబడి పనిచేస్తాను. రైతులు, యువకులు, మహిళలు, ఆదివాసీలు, బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదలు అందరి మేలు కోసం కృషి చేస్తానని దక్షిణ అయోధ్య భద్రాచలం రామయ్య సాక్షిగా హామీ ఇస్తున్నాను.

4) ఓటరు మహాశయులారా, మరో ముఖ్య విషయం! కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ దొంగ హామీలు, అబద్ధాలు నమ్మకండి. అసెంబ్లీ ఎన్నికల్లో నమ్మి ఓటు వేసినందుకే ఎంత మోసం జరుగుతుందో మీకు ఇప్పటికే అర్థమయ్యింది. ఎలాంటి ప్రలోభాలకు లొంగకండి. ధర్మం వైపు నిలబడండి. దేశం గురించి ఒక్క క్షణం ఆలోచించండి. ఇప్పుడు పాలిస్తున్నది ఓటుకు నోటు బ్యాచ్. ఐదొందలో, వెయ్యో ఇచ్చి ఓటు కొని మొహం చాటేసే రకాలు. ఎన్నికలయ్యాక అభివృద్ధి పట్టించుకోకుండా పారిపోవడానికి ఇది ఒక ఎత్తుగడ. తస్మాత్ జాగ్రత్త. ఓటరు మహాశయులారా! మోడీ గారి దృష్టి ఖమ్మం మీద ఉంది. ఇచ్చేవారు మోడీ గారు సిద్ధంగా ఉన్నారు. శ్రీ రాము డికి బంటులాగా తెచ్చేవాడిని నేను. మీ అమూల్యమైన ఓటును ఈ వీ ఎంలో నాలుగో నంబర్ గా ఉన్న కమలం పువ్వు గుర్తుపై వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి. మీ దీవెనలతో ఖమ్మం నియో జకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత నాది. నాకు ఓటు వేస్తే మన 600 ఏళ్ల కల అయిన రామాలయం కట్టిన మోడీ జీ కి, భారత్ ను అగ్రరాజ్యంగా మారుస్తున్న మోడీ జీ కి ఓటు వేసినట్లే.

భారత్ మాతాకీ జై...
జై శ్రీ రామ్..

# కాంగ్రెస్ పార్టీలో చేరిన చందులాల్ నాయక్



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

ఏన్కూరు మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, గార్ల ఒడ్డు దేవస్థానం చైర్మన్ భూక్య చందులాల్ నాయక్ శనివారం ఖమ్మంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చందులాల్ నాయక్ తో పాటు కోనాయిపాలెం, జన్నార ఎస్టీ కాలనీలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు సుమారు 40 కుటుంబాలు చేరాయి. కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో మాజీ జెడ్పిటిసి లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు. వీరిలో మాజీ జెడ్పిటిసి భూక్య సాజి, మాజీ సర్పంచ్ దూద్యా నాయక్, ఎంపీటీసీ మహేష్ కుమార్, చింతల నరసింహారావు, హరి సింగ్ తదితరులు ఉన్నారు.

# మీ సేవకుడిని కాపాడుకోండి

**-అందరివాడినైన రైతు బిడ్డను ఆశీర్వదించండి**

**-రాజకియాలకతీతంగా ఆదరించండి**

**-మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తా**

**-నా జీవితం జిల్లా ప్రజలతోనే ముడిపడి ఉంది**

**-ఎంతో అభివృద్ధి.. సేవ చేశా ఆలోచించండి**

**-మళ్లీ గెలిపిస్తే జిల్లా ప్రజల గొంతుకనవుతా...**

**-కాంగ్రెస్ కు ఓటేస్తే నిష్ఫలమే**

**-బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఓటర్లకు విన్నపం చేసిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర , మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు**

**ఖమ్మం, మే 11 :సూర్య మేజర్ న్యూస్:**

ప్రజల లక్ష్యం ..ఆశయం నెరవేరాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో రైతు బిడ్డగా అందరివాడినైనా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ మూడోసారి పార్లమెంటు కు పంపాలని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా ఓటర్లను కోరారు .శనివారం ఖమ్మంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మాట్లాడారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా అన్ని నియోజక వర్గాల్లో అన్ని మండలాలు, గ్రామాలు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కోసం రాత్రి%శీ%బవళ్ళు కష్ట పడి పని చేశారని, వారందరికీ కృతజ్ఞతతో ఉంటానని చెప్పారు. ఈ జిల్లారైతుబిడ్డగా అందరివాడిగా అందరి ఆప్యాయతల మధ్య వారితో మమేకమై ఉంటూ ప్రజలకు అండదండగా నిత్యం నిలిచిన తనను దండిగా దీవించి, మళ్లీ ఆశీర్వదించాలని నామ కోరారు. ప్రజలు మూడోసారి కూడా తనను పార్లమెంటుకు ఖచ్చితంగా పంపిస్తారనే నమ్మకం తనకు ఉందని తెలిపారు .వారి నమ్మకాన్ని నిలబెట్టుకొని పెట్టుకుంటూ మూడోసారి పార్లమెంట్ కి వెళ్లి మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై జిల్లా వాణిని పార్లమెంట్ లో బలంగా వినిపిస్తానని చెప్పారు.పార్టీలు ,కులాలు, మతాలకు అతీతంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న తనను కాపాడుకోవాల్సిన బాధ్యత ఖమ్మం జిల్లా ప్రజాలపైనే ఉందన్నారు. తెలంగాణ ప్రయోజనాలు , జిల్లా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా పార్లమెంట్లో బీఆర్ఎస్ ఎంపీలు ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.రాజకీయాల్లోకి రాకముందు నుంచే తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున సేవా కార్యక్ర మాలు చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసునని అన్నారు. బడుగు , బలహీన వర్గాల ప్రజలకు అందుబాటు లో ఉంటూ ప్రజా సేవ చేస్తున్నానని తెలిపారు. ఒకవైపు నామ ముత్తయ్య ట్రస్ట్ , బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ గా ట్రస్టీగా , మరోవైపు రాజకీయాల్లో పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్పారు .ఖమ్మం జిల్లాలో 8 వేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారులు తీసుకొచ్చిన ఘనత తనకే దక్కుతుందని చెప్పారు .రెండుసార్లు గెలిపించి పార్లమెంట్ కు పంపితే కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్న విభజన సమస్యల పైన,రైల్వే ప్రాజెక్టులు, ఇతర పెండింగ్ ప్రాజెక్టులు ,రావాలసిన నిధులు పైన పోరాటం చేసి సాధించా నని చెప్పారు. దేశంలో ఏ ఎంపీ చేయని విధంగా ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 55 వేల గ్యాస్ కనెక్షన్లు, 60 వేల ఇజ్జత్ రైల్వే పాసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ ఎంపీ కి దక్కని గుర్తింపు ఖమ్మం జిల్లా బిడ్డనైన తనకు దక్కిందని, పార్లమెంట్ కు ఎక్కువ శాతం రోజులు హాజరై , అధిక ప్రశ్నలు అడిగి, ఉత్తమ పార్లమెంటేరియన్ గా అరుదైన గుర్తింపు పొంది జిల్లా ఖ్యాతిని దేశంలో కీర్తింపజేశానని చెప్పారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజల మనసు గెలుచుకున్న నామ నాగేశ్వరరావు ను మళ్లీ గెలిపించి, పార్లమెంట్ కు పంపి మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. నామను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు జిల్లా ఓటర్లు సంసిద్ధంగా ఉన్నారని , ఎన్నికల కోసం వేచి చూస్తున్నారని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ఎంతో చేశారని ,రాష్ట్రంలో ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ సీటు ఉంటే దాన్ని కూడా ఖమ్మం జిల్లాకు చెందిన బీసీ బిడ్డకు ఇచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే







సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రజల లక్ష్యం నెరవేరాలంటే ఖచ్చితంగా మంచి మనిషి నామ నాగేశ్వరరావు ను మళ్లీ పార్లమెంటుకు పంపించాలని అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే ప్రజా లక్ష్యం నెరవేరదని స్పష్టం చేశారు నామ ప్రశ్నించే గొంతుక అని , ఆయన పార్లమెంట్ లోనే ఉండాలని , ఈ విషయం ప్రజలు గుర్తించి ఆలోచించి ఎన్నికల్లో నామ కు పట్టం కట్టాలని సండ్ర కోరారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన నామ నాగేశ్వ రావు పెద్ద ఎత్తున సేవ చేస్తున్నారని చెప్పారు. ఈ విషయం టీడీపీ శ్రేణులు గుర్తించి కాంగ్రెస్ కు ఓటు వేయకుండా నామా నాగేశ్వర రావు గారి కారు గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియ జేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు ,జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ,డి సి సి బి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం , పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, పార్టీ రఘునాధ పాలెం మండల అధ్యక్షుడు వీరూ నాయక్ , మైనారిటీ నాయకులు తాజుద్దీన్, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### -కాంగ్రెస్ శ్రేణులకు శెట్టిపల్లి పిలుపు



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఏన్కూర్ సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు కోరారు. పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన బీజేపీ తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశ ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీ ఆర్ స్ పార్టీకి బుద్ధి చెప్పారని ఈ ఎన్నికల్లో బీజేపీని కూడా ఇంటికి సాగనంపుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే కొన్ని నెరవేర్చిందన్నారు.ఆగస్టు లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని ఆయన చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేసి రామసహాయం రఘురాం రెడ్డి గారిని ఈవీయం నెంబర్ 3 పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు...



**ఖమ్మం రూరల్ లోని వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి గొల్లగూడెం గ్రామానికి ద్విచక్రవాహనం మీద శుక్రవారం సాయంత్రం వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడి ఖమ్మంలోని ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తేజావత్ పంతులు, సంపేట ప్రశాంత్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శించారు. బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.**

## మీలో ఒకడిని.. మీ వాడిని

### - ప్రజలతో మమేకమవుతూ.. రఘురాం రెడ్డి ప్రచారం





**ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్ :**
నిత్యం ప్రజలను కలుస్తూ.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ఓపికగా వారి మాటలు వింటూ.. జనంతో మమేకమవుతూ కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తనదైన శైలిలో ఆకట్టుకుంటున్నారు. శనివారం ఉదయం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ రోడ్ నంబర్ 10 లోని శ్రీదేవి గ్రానైట్స్ అధినేత నల్లమోతు వెంకట్ బాబు నివాసానికి వెళ్లారు. అక్కడ స్థానికులతో సమావేశమై.. మాట్లాడి అందరితో కలిసి అల్పాహారం స్వీకరించారు. ప్రజాసేవ చేసుకుంటానని, మీలో ఒకడిగా ఉంటానని.. ఒక్క అవకాశం ఇవ్వాలని విన్నవించారు. అనంతరం నిర్వాహకులు నల్లమోతు వెంకట్ బాబుకు ధన్యవాదాలు తెలిపి.. అన్నదాతా..సుఖీభవ అంటూ వేరే కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఎంత ఎదిగినా.. భలే ఒదిగి ఉంటారు అని రఘురాం రెడ్డిని స్థానికులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, సీపీఐ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వర్లు, దండా పుల్లయ్య, బంక్ అసోసియేషన్ బాధ్యులు మోతుకూరి గోపాలరావు, నాయకులు నల్లమోతు సురేష్, పాల్గొన్నారు.

## మా ఆర్యవైశ్యుల ఓట్లన్నీ రఘురాం రెడ్డికే..

### - వైరా ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటన

**వైరా: సూర్య మేజర్ న్యూస్ :**
ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ ఓట్లన్నీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికే వేస్తామని.. వైరా పట్టణ ఆర్యవైశ్యులు ప్రకటించారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఏర్పాటు చేసిన సమ్మేళనంలో ఈ మేరకు తమ మద్దతు తెలిపారు. ఆర్యవైశ్యులమంతా మహాత్మా గాంధీ కాలం నుంచి కాంగ్రెస్ పట్ల సానుకూలంగా ఉన్నామని, మతతత్వ బీజేపీ విధానాలను తిప్పికొట్టేందుకు ఈ ఎన్నికల్లో సంపూర్ణంగా.. కాంగ్రెస్ కే ఓటేస్తామని అన్నారు.

**బీఆర్ఎస్, బీజేపీలను నమ్మొద్దు..: రఘురాం రెడ్డి**
పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ రాష్ట్రానికి ఏమీ చేయలేదని, కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజల నెత్తిపై వేసి దిగిపోయాడని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఈ పార్టీ బీజేపీ కి బీ పార్టీ లాగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మతతత్వ బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదకరం లోకి నెట్టిందని తెలిపారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు, రాజ్యసభ సభ్యురాలు, ఎమ్మెల్యేల సమన్వయంతో ప్రజా సేవ చేసుకుంటానని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



**కేసీఆర్ ను ఇంటికి పంపాం..ఇక మోదీని గద్దె దించుదాం:ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలో కేసీఆర్ ను ఇంటికి పంపామని, ఇక కేంద్రంలోని మోదీని ఈ ఎన్నికల్లో గద్దె దించుదామని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ కే ఓటేయాలని కోరారు. మిట్టపల్లి రాఘవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. ఆర్యవైశ్య నాయకులు వెంకటకృష్ణ, కట్ల రంగారావు, కమర్తపు నాగేశ్వరరావు, సింగరాయపాలెం ఎంపీటీసీ కృష్ణార్జున రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయా బాయి, సీపీఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలి

### -బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలు
### -చివరి రోజు హోరెత్తిన ప్రచారం
### -ఎంపీ అభ్యర్థి తాండ్రను గెలిపించాలని పెద్ద ఎత్తున నినాదాలు

**ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులకు ఓట్లు వేశారని ఈ ఒక్కసారి బిజెపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో, మండలాల్లో , గ్రామాల్లో బిజెపి, టిడిపి, జనసేన, ఎంఆర్పిఎస్ సంయుక్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్ లో పార్టీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ గుర్తు అయిన కారు రిపేర్ కు వచ్చిందని దాన్ని ఖమ్మం మున్నేటిలో వెయ్యాలని పిలుపునిచ్చారు. భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే మరోసారి మోడీ ప్రధాని కావాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ అభ్యర్థి వినోద్ రావు మచ్చలేని వ్యక్తి. నీతి నిజాయితీ గల తాండ్రను ఖమ్మం అభ్యర్థిగా ప్రధానమంత్రి మోడీ గారు పంపించారని తెలిపారు. ఆయనకు ఓటు వేస్తే మీరు మోడీకి ఓటు వేసినట్లేనని చెప్పారు.బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడారు. రాజకీయ స్పీచ్ లు అంటే తెలియని నాకు మీ ఆదర అభిమానులు, నాయకుల సలహాలు సూచనలు ఈ ఎన్నికల ప్రచారాన్ని సక్సెస్ చేసినట్లు తెలిపారు మోడీ సైనికుడిల మీ దూతల పని చేస్తా నని చెప్పారు. ములకలపల్లి మండలం తిమ్మంపేట (సొంతూరు), ఖమ్మం నగరం లో ఉండి ఇక నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. మోడీ ఆధ్వర్యంలో మరో30 ఏళ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. కొద్ది గంటల్లో పోలింగ్ ఉందని మీరే ఎంపీ అభ్యర్థి అనుకొని ప్రచారం చేయాలని బిజెపి టిడిపి జనసేన ఎంఆర్పిఎస్ శ్రేణులకు సూచించారు. పోలింగ్ రోజున ఉదయం మొదటి రెండు గంటలోనే ఓటు వేసి, ఇతరులతో ఓటు వేయించాలని సూచించారు. ఈ ఓటు మీదే మన భవిష్యత్తు ఆధారపడి ఉందని ఓటర్లకు తెలియజేయాలని ఆయా పార్టీ శ్రేణులను ఎంపీ అభ్యర్థి రావు కోరారు. టిడిపి తో నడిచింది కొంతైన ఎంతో దూరం నడిచిన అనుభవం ఏర్పడిందన్నారు. ఈ అవకాశం మళ్ళీ రాదని ప్రతి ఒక్కరు కమలం పువ్వు పై గుర్తు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నా ధైర్యం.. నా బలగం మీరు.. దేశం మొత్తం చూస్తున్నది ఖమ్మం వైపు. కమల వికాసం గురించి చర్చ జరుగుతోంది. ప్రధాన మంత్రి ఆఫీస్ కూడా ఆరా తీస్తోంది. మోడీ సైనికుడుగా మీ దూతగా పని చేస్తా. ఇక్కడి సమస్యలు డిల్లీ కి తీసుకెళ్లి పరిష్కరిస్తా. ఒక పక్క 18 గంటలు పని చేసి మోడీ ఉన్నారు, వారి కుటుంబంలో ఎవరు లేరు. కాంగ్రెస్ లో తల్లి, కొడుకు, కుమారుడు , భార్య , వియ్యంకుల రాజకీయాల నడుస్తున్నాయి. మోడీదీ భారతదేశమే కుటుంబంగా పాలన సాగుతుందన్నారు. ఒక పక్క దేశం బాగుపడుతుంటే ఖమ్మం ఏ పాపం చేసింది పది ఏళ్ల నుంచి అభివృద్ధి లేదన్నారు. మధిర సత్తుపల్లి పాల్వంచ కొత్తగూడెం తదితర నియోజకవర్గాల్లో విద్య, ఉపాధి అవకాశాలు కూడా లేవన్నారు. మన దగ్గర ఫుల్ టాలెంట్ ఉంది. ఇంటి నుంచి పని చేయవచ్చు. ఎంపీ నిర్లక్ష్యంతోనే ఇక్కడ అభివృద్ధి జరగలేదు. నన్ను గెలిపిస్తే నాకు తెలిసిన 30, 40 పెద్ద కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా. మహిళలు, రైతులు ను మోసం చేసి వారు ఇంత వరకూ బాగు పడలేదన్నారు. మే 13 కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులకు అవకాశం ఇచ్చారని ఈ ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్లమెంట్ ఇంచార్జ్ నంబూరి రామలింగేశ్వర రావు, దేవకి వాసుదేవరావు, అంజయ్య, శారద, దొంగల సత్యనారాయణ, ఉదయ్ ప్రతాప్, నున్నా రవి, పిల్లల మర్రి, వెంకట్, తాజ్ నోత్ భద్రం, కొణతం లక్ష్మీనారాయణ, కుమిలి శ్రీనివాస్, గుత్తా వెంకయ్య, మందా సరస్వతి, దొడ్డ అరుణ మరియు జిల్లా మండల నాయకులు, టిడిపి నాయకులు హరీష్, రాజరాజేశ్వరి ఎమ్మార్పీఎస్, జనసేన నాయకులు పాల్గొన్నారు









సూర్య

ఆదివారం 12, మే 2024

# సమర్థవంతమైన పాలన అందించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే

-కాబోయే దేశ ప్రధానమంత్రి రాహుల్ గాంధే..
- ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు..
-కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం..
- అవినీతితో ప్రజలను దోసుకున్న బిజెపి
- బిఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడ లేదని స్పష్టికరణ..
- రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య...




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు సాధారణ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే తెలంగాణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు... భద్రాచలం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయము నందు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.. శనివారం పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు... రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి ప్రజల జీవన విధానంలో మార్పు వస్తుందన్నారు ..అవినీతి తో ప్రజలను దోచుకొన్న బిజెపి, టిఆర్ఎస్ మధ్య ఎలాంటి తేడా లేదని స్పష్టించేశారు... గడిచిన 10 ఏళ్లలో కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కెసిఆర్ ప్రజలకు ఏం చేశారని ఓటు వేయాలని ప్రశ్నించారు.. ఈనెల 31న జరగనున్న ఎన్నికలు దేశ ,జిల్లా భవిష్యత్తును ప్రజల తల రాతలను మార్చే ఎన్నికలను ఉద్ఘాటించారు. కేంద్రం లో పదేండ్ల మోడీ పరిపాలనలో ప్రజల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు... ఇక్కడ ప్రాంతానికి పదేళ్ల కాలం ఎంపీలుగా ప్రాతినిథ్యం వహించిన ఎంపీలు భద్రాచల ప్రాంత అభివృద్ధిగురించి ఆలోచన చేయకుండా కెసిఆర్ చెప్పే అబద్ధాల మాటలతో ఆయనకు మాత్రమే భజన చేశారని ఎద్దేవా చేశారు.. ఈ ఎన్నికల్లో మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించుకుంటే భద్రాద్రి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు .. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గుర్తు హస్తం గుర్తుపై ఓటేసి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. బలరాం నాయక్ గెలుపుతో భద్రాచలం ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆదరించి పార్లమెంటుకు పంపించాలని కోరారు.. అలాగే భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగి తీరుతుందని అభివృద్ధి చేయుటకు అన్ని విధాలుగా ప్రభుత్వము సిద్ధంగా ఉందని చేసి చూపిస్తామని ఆయన అన్నారు. పదేండ్లపాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పాలక మండలి నిర్ణయించలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే దేవాలయం పాలక మండలి ఏర్పాటు చేసి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.. రాష్ట్రం ,కేంద్రంలో సుస్థిర సమర్థవంతమైన పాలన అందించేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కుల మత వ్యత్యాసం లేకుండా స్వచ్ఛమైన పాలన అందించే రోజులు దగ్గరపడ్డాయని ఆయన పేర్కొన్నారు.. బిజెపి లాంటి మతతత్వ పార్టీలను అరికట్టకపోతే దేశం ప్రమాదంలో పడుతుందని తాజా ఎన్నికల్లో మన వేసే ఓటే మన భద్రాచలం ప్రాంతం అభివృద్ధికి నాంది అన్నారు.. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ఇండియా కూటమితో పార్టీలు ఇంటికి పరిమితం కానున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రిజర్వేషన్స్ పెంచుతూ అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, దేశ ప్రజల అభివృద్ధి సంక్షేమం భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. మహబూబాద్ పార్లమెంటు మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ఎంపీగా పనిచేసిన అనుభవం ఉందని మనమందరము ఆదరించి ఢిల్లీ సభకు పంపాలని పిలుపునిచ్చారు.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తుందన్నారు..భద్రాద్రి రామాలయం మరిచిన మోడీకి ఈసారి ఎన్నికల్లో రాముడే బుద్ధి చెప్తాడని పేర్కొన్నారు... మోడీ ప్రభుత్వం పాలనలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన కూడా పెట్రోల్ డీజిల్ ధరలు మాత్రం ఆకాశాన్ని చూపిస్తున్నాయనిమర్శించారు. రైల్వేస్టేషన్లో ఏర్పోర్ట్లోనే ఇంకా మరెన్నో ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానే అంబానీలకు కట్టబెట్టడం ఒకటే మోడీ ముందున్న ఏ జెండా నిమర్శించారు. సిబిఐ వంటి స్వతంత్ర సంస్థలను కూడా మోడీ విచ్చలవిడిగా వాడుకున్నారని పేర్కొన్నారు.. ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయకులు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గ ప్రసాద్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లీం రిజర్వేషన్లపై బాజాపా తీరు మార్చుకోవాలి

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని ముస్లింలపై భారతీయ జనతా పార్టీ కక్ష కట్టే దోరణిని మానుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ సంఘం జిల్లా అద్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో హితవు పలికారు. గత కొన్ని ఏళ్లుగా తెలుగు రాష్ట్రాలలో పాగా వేయాలని భారతీయ జనతా పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తుందని, కానీ వారి కలలు, కలలుగానే మిగిలిపోతున్నాయని ఎద్దేవా చేశారు. హిందూ, ముస్లింలు అన్నదమ్ములుగా కలిసి మెలుగుతున్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో విద్వేషాలు రెచ్చగొట్టి తమ ఉనికిని చాటుకోవాలని భాజపా అధినాయకత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తుందని, వారి ఆటలను రెండు తెలుగు రాష్ట్రాలలోని హిందూ, ముస్లింల ప్రజలు ఈ ఎన్నికలలో గుణపాఠం చెప్తారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసి విద్వేషాలతో రెచ్చగొట్టినా, తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు పట్టం కట్టరన్నారు. 2019లో మోడీ ప్రభుత్వం అగ్రవర్ణాలలోని పేదల కోసం ఈ డబ్ల్యు ఎస్ పేరుతో అమలుపరిచిన రిజర్వేషనలలో ముస్లింలకు కూడా అవకాశం ఉండగా, మరి ఆనాడే ముస్లింలు ఈడబ్ల్యాయస్ కు అర్హులు కాదని జీవోలో ఎందుకు పేర్కొనలేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తరప్రదేశ్,మద్య ప్రదేశ్ ,అస్సాం తదితర రాష్ట్రాలలో ముస్లీంలకు ఓ.బి.సి రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కర్ణాటక రాష్ట్రంలో తాజాగా కేంద్రం 36 పేద ముస్లిం కులాలకు ఓబీసీ రిజర్వేషన్లు కల్పించిందని, మరి తెలుగు రాష్ట్రాల్లోని ముస్లింల రిజర్వేషన్ పట్ల ఎందుకు కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. గత పది ఏండ్లుగా అధికారంలో ఉన్న భాజాపా ప్రభుత్వానికి గుర్తుకురాని రిజర్వేషన్ల రద్దు ఈ ఎన్నికలలోనే ఎందుకు గుర్తుకు వస్తుందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బిసి లకు అమలవుతున్న రిజర్వేషన్లు తగ్గించి ముస్లీంలకు పంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని నిందలు వేయటం ప్రధానమంత్రికి తగదన్నారు. 2007 లో దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖరరెడ్డి ప్రత్యేకంగా ముస్లీంలలోని ఆర్థికంగా వెనుకబడిన 14 ముస్లీం ఉపకులాలకు రిజర్వేషన్ కల్పించటం జరిగిందని అటువంటి పార్టీపై నిందలు వేయటం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా బాజాపా ప్రభుత్వం కేవలం స్వార్ధ రాజకీయాల కోసం తెలంగాణ ,ఆంధ్రా రాష్ట్రాలలో ని ముస్లింలపై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

– ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ నాగా సీతారాములు





సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ మండలం సర్వారం గ్రామ ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేసిందని, త్వరలో రైతులకు రుణమాఫీ, మహిళలకు ప్రతీ నెల రూ.2500 నగదు అందిస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందన్నారు. మతోన్మాద బీజేపీ తో దేశానికి ప్రమాదకరమని, రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు. రేపు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాధావత్ శారద, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, సిపిఐ సీనియర్ నాయకులు మాన్ సింగ్, కాంగ్రెస్ నాయకులు మండె హనుమంతరావు, మంగ్యా, వై రమేష్ యాదవ్, బాదావత్ కోటేశ్ నాయక్, అరుణ్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నామా గెలుపుకై 6వ వార్డులో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) – ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ 6 వ వార్డు బూత్ నంబర్ 177, 178 లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. గడిచిన పదేళ్ల పాలనలో కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలను గురించి ఓటర్లకు వివరించారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, కిన్నెరసాని తాగునీళ్లు, బస్తీ దవాఖాన, ఆసరా పెన్షన్లు కెసిఆర్ హయాంలో అందించారని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఏ గ్యారెంటీ అమలు చేయలేదని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని వారు స్పష్టం చేశారు... ఈ యొక్క కార్యక్రమంలో. ఎండీ ఖాజాబాక్ష్. ఎండి.గౌస్ షరీఫ్ మైను శమీ సుందర్ పాసి రాజు కార్తీక్ సత్యనారాయణ రహీం యాకూబ్ బాబు జానీ కుమార్. మహిళలు నాయకులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





# అన్ని రకాల మౌలిక వసతులు ఉండాలి

**- భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ..**





భద్రాచలం సూర్య (మేజర్‌న్యూస్) - ఆశ్రమ పాఠశాలల సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధిని పెంపొందించుట కొరకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం ఐటీడీఏ పీఎంఆర్సి భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 73 ఆశ్రమ పాఠశాలలు, 21 వసతి గృహాలకు సరఫరా చేసే 4, వేల సీలింగ్ ఫ్యాన్స్ 4, వేలు ట్యూబ్ లైట్లు , ఇతర వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభించే నాటికి అన్ని పాఠశాలల్లో వసతి గృహాలలో మైనర్ రిపేర్లు, ప్యాచ్ వర్కులు, వాష్ రూమ్, టాయిలెట్లు మరియు ఫ్లోరింగ్ రిపేర్ల పనులు జరుగుతున్నాయని అలాగే ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు కరెంటు సంబంధించిన ప్రతి పని పూర్తి కావాలని, గిరిజన సంక్షేమ శాఖ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్లో ఒకే రకంగా ఉండడానికి ఏ టి డబ్ల్యూ ఓ పరిధిలోని పాఠశాలల్లో సరఫరా చేయడానికి ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సంబంధిత పి ఎం ఆర్ సి అధికారుల ద్వారా పాఠశాలలకు, వసతి గృహాలకు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు ఎంతవరకు అవసరం ఉన్నవి హెచ్ఎం, వాటేల్ల ద్వారా తెలుసుకొని ఏ పాఠశాలకు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు పంపిస్తున్నారో తప్పనిసరిగా ఆ పాఠశాల ,వసతిగృహం పేర్లు ఫ్యాన్ల పైన వ్రాయించాలని అలాగే ఫ్యాన్లు ట్యూబ్లైట్లు వారంటీ కార్డు ఇచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్ హెచ్ఎం లతో రసీదు తీసుకోవాలని అన్నారు. సంబంధిత స్పెషల్ ఆఫీసర్లు వస్తువులు పాడు కాకుండా చూడవలసిన బాధ్యత హెచ్ఎం , వార్డెన్లపై ఉందని ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, డిఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ కిషన్



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - లక్ష్మీదేవిపల్లి బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి సొంత గూటికి (బి.ఆర్.ఎస పార్టీ)లో శేషగిరినగర్ మాజీ సర్పంచ్ కిషన్ ఆయన అనుచరులు చేరారు..ఈ సందర్భంగా కొట్టి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ బి.ఆర్.ఎస పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కిషన్ సొంత పార్టీ లోకి మళ్ళీ రావటం ఆనందదాయకమైన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉర్దుగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, రామ్మూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# గురుకులం బాయ్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి ని సస్పెండ్ చేయాలి

**- పిడిఎస్‌యూ డిమాండ్**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) - విద్యార్థులకు భోజనం నాణ్యతతో పెట్టకుండా అన్నంలో పురుగులు వచ్చిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెట్టగూడెం గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి ని సస్పెండ్ చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ జిల్లా నాయకులు మునిగేలా శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం కళాశాల విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని పి డి యస్ యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా విద్యార్థులకు సరైన భోజనం అందించకుండా విద్యార్థులకు రావాల్సిన సీజనల్ ఫ్రూట్స్,బిస్కెట్స్, ఎగ్స్, విద్యార్థులకు ఇవ్వకుండా మాయం చేస్తూ అడిగిన విద్యార్థులను కక్షపూరితంగా టార్గెట్ చేసి బెదిరింపులకు గురి చేయడం, కళాశాల సిబ్బందితో విద్యార్థులపై ఒత్తిడి చేపించి విద్యార్థులను టీసీలు ఇచ్చి ఇంటికి పంపించే విధంగా గిరిజన విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ ఇంత కక్షపూరితంగా వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలకు రెగ్యులర్ గా హాజరు కాకపోవడమే కాకుండా ఫుడ్ ఇంచార్జీ లను నియమించి వారి పని విధానంతో సరైన పరిశీలన లేకపోవడం వలన విద్యార్థులకు నాణ్యమైన ఫుడ్ అందకపోవడం వలన తీవ్రమైన ఎండల సమయంలో విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాలు కావడం వలన డిగ్రీ పరీక్షలు సరిగా రాయలేని పరిస్థితి ఏర్పడింద ని వారు అన్నారు. ప్రిన్సిపాల్ సరైన అడ్మినిస్ట్రేషన్ లేకపోవడంతో సీనియర్ విద్యార్థులు కొంతమంది జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడడం సీనియర్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ మద్దతు పలుకుతూ వారిని ప్రోత్సహించడంతో విద్యార్థుల మధ్య రెండు బృందాలుగా ఏర్పడి కళాశాలలో ఘర్షణ వాతావరణం ఏర్పడే విధంగా ప్రిన్సిపాల్ వ్యవహార శైలి ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ కళాశాలపై పర్యవేక్షించి జరుగుతున్న పరిణామాల పట్ల పరిశీలన చేసి కళాశాల ప్రిన్సిపాల్ ను స్పెండ్ చేసి వివాదానికి పాల్పడుతున్న కొంతమంది అధ్యాపకులను సైతం కళాశాల నుండి మార్చి కళాశాలలో విద్యార్థులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



# తెలంగాణ ఉద్యమకారుల భవనానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డా: చీమ శ్రీనివాస్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జిల్లా కన్వీనర్ యండీ మంజూర్ ఆధ్వర్యంలో పాల్వంచలోని "అమరవీరుల స్థూపం" వద్ద, అన్ని ఉద్యమ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలలో ఉన్న ఉద్యమకారులూ మాట్లాడుతూ సంయుక్తంగా "ఉద్యమకారులను గుర్తించి, 250 చ:గ ల ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు , అమరవీరుల కుటుంబాలకు రూ 25,వేలు పెన్షన్ ప్రకటించిందన్నారు. ఉద్యమకారులనూ, అమరవీరుల కుటుంబాలనూ గుర్తించి గౌరవించిన పార్టీ, సామాన్యుల సంక్షేమం, దేశ అభివృద్ధి కాంక్షించీ, దేశ సమైక్యతను కాపాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అనీ " ఇండియ కూటమి" కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది రామసహాయం రఘురాంరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల న్నారు.మతోన్మాద చిచ్చు పెట్టి విద్వేషాలను పెంచి, కేవలం పదీ ఇరవై మంది కార్పొరేట్ల చేతుల్లోకి దేశాన్ని తాకట్టు పెట్టి, అధిక ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీ పార్టీనీ, అమరవీరుల త్యాగాలనూ, ఉద్యమకారులనూ వాడుకుని గద్దెనెక్కి అమరవీరుల కుటుంబాలనూ, ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించి, పదేండ్లు తన కుటుంబ క్షేమం, అభివృద్ధే పరమావధిగా పని చేసిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలి" అని సంయుక్తంగా ఉద్యమకారులందరూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసీసీ రాష్ట్ర సెక్రటరీ గొల్లపల్లి దయానంద్, ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్డీ రషీద్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు బరగడి దేవదానం, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శనగ రాంచందర్, ఎస్సీ ఎస్టీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, సీనియర్ తెలంగాణ టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపాద సత్యనారాయణ, సీనియర్ జిల్లా ఉద్యమ నాయకులూ ఎస్డీ హుస్సేన్, కట్టా అయిలయ్య, కుదురుపాక వెంకటేస్వర్లు, కేసుపాక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్‌ను గెలిపించండి- సిపిఎం.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఇండియా కూటమి తరపున మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజి మంత్రి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ వార్డులు, మండలం లోని వివిధ బస్తీలలో ప్రచారం నిర్వహించారు. కార్మిక, కర్షక వ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించాలని కోరారు .వామపక్ష,లౌకిక ప్రజాతంత్ర కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరామ్ నాయక్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం సిపీఎం పార్టీ గానిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు,నాయకత్వం వహించారు. ప్రచారం లో పార్టీ శ్రేణులు దారవాత్ రాందాస్, వీరస్వామి, హుస్సేన్, వెంకన్న, కౌసల్య, కోటమ్మ, భవాని, పద్మ, సంతోష, వీరభద్రం, నీలరాణి, జయరాజు, మంగ, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల పోలింగ్ స్టేషన్ల సెక్టరల్ అధికారులతో ప్రత్యేక సమావేశం



**– నిర్వహించిన ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్..**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – సెక్టరల్ అధికారులు ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఎన్నికల సామాగ్రిని అన్ని సరిచూసుకొని పోలింగ్ స్టేషన్ల ప్రకారము రూట్ వారీగాపోలింగ్ సిబ్బందిని సకాలంలో చేరవేయాలని 110 పినపాక (ఎస్టి) అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి/ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం నాడు మణుగూరులోని తాసిల్దార్ కార్యాలయంలోని సమావేశ మందిరములో పినపాక నియోజకవర్గం పోలింగ్ స్టేషన్ల సెక్టరల్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత సెక్టార్ల అధికారులు పోలింగ్ సిబ్బందిని పోలీస్ స్టేషన్ల వారిగా సిబ్బందిని జాగ్రత్తగా చేరవేయాలని, సెక్టార్లకు ఏర్పాటుచేసిన బస్సుల మీద సెక్టార్ నెంబర్, పిఎస్ నెంబర్లు తప్పనిసరిగా రాయాలని అలాగే ఎన్నికల సామాగ్రితో పాటు గ్లూకోస్ డి , ఓ ఆర్ ఎస్ పాకెట్లు తప్పనిసరిగా తీసుకొని వెళ్లాలన్నారు. మారుమూల దూరంగా ఉన్న మండలాలైన గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం సంబంధించిన సెక్టరు అధికారులు ముందుగానే పోలింగ్ సిబ్బందిని ఎన్నికల సామాగ్రిని తీసుకొని పోవాలని అన్నారు. అలాగే పోలింగ్ జరిగే రోజు ఉదయం మార్కుపోలు, మిషన్ పని చేస్తుంది లేనిది చూడాలని అలాగే పోలింగ్ స్టేషన్ పరిసరాలలో , గ్రామంలో పార్టీలకు సంబంధించిన గుర్తులు ఏమి ఉండకుండా చూడాలని, పోలింగ్ జరిగే రోజు రెండు గంటలకు ఒకసారి స్త్రీలది, పురుషులకు సంబంధించిన పోలింగ్ సరళి వేరువేరుగా ఎలక్షన్ అధికారులకు తప్పనిసరిగా తెలియజేయాలని ఆయన అన్నారు. పోలింగ్ జరిగే రోజు ఓటర్ లిస్ట్ ప్రకారము ఓటింగ్ అయిపోగానే సమయం అయిపోయిన తర్వాతనే సామాగ్రి మొత్తం సర్దు కొని పోలీసు రక్షణలో స్ట్రాంగ్ రూములకు చేరవేయాలని అన్నారు. సంబంధిత సెక్టరల్ అధికారుల వద్ద ఉన్న ఈవీఎం యంత్రాలు ఎట్టి పరిస్థితులలో వాహనంలో నుంచి బయటకు తీయవద్దని పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలు మరమత్తుకు గురి అయినప్పుడు మాత్రమే సెక్టార్ అధికారులు ఈవీఎం యంత్రాలను రీప్లేస్ చేయాలని అన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూములకు పోలింగ్ ఈవీఎం యంత్రాలు తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రిసెప్షన్ కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన మేర హమాలీ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. సంబంధిత సెక్టర్ అధికారులు మీ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినవి, లేనిది పోలింగ్ స్టేషన్ల వారీగా పరిశీలించి అన్ని ఏర్పాట్లు జరిగేలా చూసుకోవాలని అన్నారు. పోలింగ్ బూతులలో పనిచేయుచున్న పిఓలు, ఏపీవోలు మరియు సపోర్టింగ్ సిబ్బంది జాగ్రత్తగా తమకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, నయా తాసిల్దార్ ఎలక్షన్ నాగరాజు, అగ్రికల్చర్ ఏడి భాస్కర్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, సెక్టర్ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డి గెలుపుకోసం కథం తొక్కిన జనం

**- మిత్రపక్షాల ఆధ్వర్యంలో ది**
**పాల్వంచలో భారీ ర్యాలీ.**
**- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం.**
**- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు జిల్లాలో స్థానంలేదు.**
**- జన ఉత్సహం రఘురాంరెడ్డి విజయోత్సవ ర్యాలీని తలపిస్తోంది.**
**- కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**







పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – సీపీఐ, సిపిఎం, టీ జే ఎస్ బలపరచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ శనివారం తొలుత జగన్నాధపురం వద్ద పెద్దమతల్లి ఆలయంలో ఎంఎల్ఏ కూనంనేని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడు హర్ష రెడ్డి, మిత్రపక్షాల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం మిత్రపక్షాల ఆధ్వర్యంలో పాల్వంచలో బస్టాండ్, రాజీవ్ గాంధీ మార్కెట్, శాస్త్రి రోడ్, అంబేద్కర్ సెంటర్, పాత పాల్వంచ మీదుగా నవభారత సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిపిఎం నుండి కాంగ్రెసులో చేరిన వెంకట్ రెడ్డి, గొండి శ్రీనివాస్ రావు

**–సిపిఎం పార్టీ నుండి బహిష్కరిస్తున్నామని వెల్లడి**
**– పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి..**

భద్రాచలం సూర్య(మేజర్ న్యూస్)– భీమవరం వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీచే గొండి శ్రీనివాస్ రావు తమ రాజీనామా పత్రాన్ని సిపిఎం పార్టీకి సోషల్ మీడియా ద్వారా పంపించినట్లు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తెలిపారు. భీమవరపు వెంకటరెడ్డి పార్టీ కార్యాలయానికి రాకుండనే సోషల్ మీడియాలో రాజీనామా పత్రాన్ని పోస్ట్ చేయడం జరిగినదనితెలిపారు. సోషల్ మీడియా ద్వారా అందిన సమాచారాన్ని బట్టి పార్టీ శనివారం ఏర్పాటు చేసుకున్న అత్యవసర సమావేశంలో సిపిఎం పార్టీ నిర్ణయం మేరకు భీమవరం వెంకటరెడ్డి చేగొంటి శ్రీనివాసు ను కూడ సిపిఎం పార్టీ నుండి ఇరువురిని బహిష్కరిస్తున్నామని, నేటి నుండి ఆ ఇరువురికి సిపిఎం పార్టీకి వారికి ఎటువంటి సంబంధం లేదని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వైవి రామారావు, పి సంతోష్, లీలావతి పట్టణ కమిటీ సభ్యులు, నాగరాజు , భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ముగి సిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –పార్లమెంట్ ఎన్నికలు ప్రచారం శనివారం నాలుగు గంటల లోపు ముగిసిందని ఎన్నికల జరిగేంత వరకు బ్రాందీ షాపులను మూసి వేయడం జరుగుతుందని పాల్వంచ ఎస్ హెచ్ ఓ ఎస్ ఐ బాణాల రాములు తెలిపార. కావున ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత సభలో సమావేశాలు ఎటువంటివి జరపరాదనే జరిపినచో చట్టమైన కఠిన చర్యలు తీసుకుంటామని పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని ప్రజలు రాజకీయ నాయకులు, అందరూ సహకరించాలని తెలియజేశారు.

# రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను కలిసిన బిఎంఎస్ నాయకులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– భారత పార్లమెంట్ సాధారణ ఎన్నికలలు ఈ నెల 13న ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ శాతం పెంచడానికి పరిశ్రమలలో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు వేతనంతో కూడిన పూర్తి సెలవు ఇవ్వాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్ రాజును బిఎంఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం జాతీయ ఉపాధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ పోలింగ్ రోజున 24 గంటల సెలువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో దూర ప్రాంతాల నుంచి ఉపాధి కోసం జిల్లా పరిసర ప్రాంతాల్లో నివాసం ఉన్నారని తమ తమ ప్రదేశాలలో ఓటు హక్కు వినియోగించడం కోసం కార్మికులందరికీ వేతనం సెలవు ఇవ్వాలని కోరారు. సెలవు ఇవ్వడానికి కొన్ని యాజమాన్యాలు నిరాకరిస్తూన్నాయని కేవలం ఉదయం 7గం. నుండి సా.6.గం గంటల వరకే ఓటింగ్ సమయంలోనే సెలవిస్తామని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంఆర్ఎఫ్ లాంటి భారీ పరిశ్రమలో వేలమంది పనిచేస్తున్నారని సెలవు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఓటు వేయడానికి నిరాకహత చూపిస్తున్నారని దీనివల్ల ఓటింగ్ శాతం మీద ప్రభావం చూపుతుందని ఎన్నికల కమిషనర్ కు తెలియజేశారు. ఓటు వేస్తే వెయ్యకపోతే మాకెందుకని యాజమాన్యాలు మొండి కేస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య పండుగ రోజు సెలవు ఇవ్వకపోవడం కార్మిక హక్కులను కాలరాయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం ఇచ్చిన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చూడాలని కమిషన్ కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి పి మోహన్ రెడ్డి, న్యాయవాది వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

